జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 20 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 296 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మాకు అధికారమే పరమావధి కాదు

- బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవంగా నిర్వహిస్తామన్న కేటీఆర్
- ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు తెలంగాణ పురిటిగడ్డ అన్న మాజీ మంత్రి
- తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యం


2

## ఫోన్ ట్యాపింగ్ కేసు... హరీశ్ రావుకు ఊరట

- తన ఫోన్ ట్యాప్ చేశారని పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ ఫిర్యాదు
- హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన హరీశ్ రావు
- తదుపరి విచారణ చేపట్టే వరకు దర్యాప్తుపై స్టే విధించిన హైకోర్టు

2

# రాష్ట్రాలకు వరద సాయం



- 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదం
- 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులపై సాయంపై నిర్ణయం
- ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయింపు

రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్‌డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

2లో






## నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదు అది మానవాళి మనుగడకు జీవనాధారం

- తాగునీటి వ్యవస్థ స్థిరీకరణక నిధులు మంజూరు చేయండి
- స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు
- ఆ హక్కుని కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వాలదే
- జలశక్తి సదస్సులో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

ప్రజా జ్యోతి, హైదరాబాద్/ న్యూఢిల్లీ

తెలంగాణలోని తాగునీటి వ్యవస్థ స్థిరీకరణ కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీతి ఆయోగ్ గతంలో సిఫార్సు చేసిన విధంగా కనీసం రూ.16 వేల కోట్లను మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఏటా తాగు నీటి అవసరాల కోసం తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ. 5 వేల కోట్లను వెచ్చిస్తుందని గుర్తు చేశారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో రెండు రోజుల పాటు జరుగుతున్న అన్ని రాష్ట్రాల తాగు, సాగునీటి పారుదల శాఖ- మిగతా2లో

# భవిష్యత్తు బీఆర్ఎస్‌దే



### బీఆర్ఎస్ పనైపోయిందని మనవాళ్లే ప్రచారం చేశారు

- పార్టీ పనైపోయిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపై ఫైర్
- పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయాల ప్రకటన
- ఘనంగా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ
- పార్టీ కమిటీలకు గులాబీ బాస్ ఆదేశం
- కమిటీల ఇంఛార్జిగా హరీశ్‌రావు నియామకం
- ఏప్రిల్ 10 నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఏప్రిల్ 27వ బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- డీలిమిటేషన్ తర్వాత మహిళలకు 53 సీట్లు కేటాయిస్తాం: కేసీఆర్
- తెలంగాణలో 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం: కేసీఆర్

ప్రజా జ్యోతి, హైదరాబాద్

బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలతో మొదలుట్టారు. పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపైన ఆయన మండిపడ్డారు. "ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారు. ఇలాంటి ప్రచారం చేయడం సరైంది కాదు. ఇది ఖండించదగ్గ విషయం" అని సీరియస్ టోన్‌తో అన్నారాయన. అయితే.. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదని.. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు. ఇక.. ఏప్రిల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఉంటాయని.. ఏడాది పొడవునా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 10 నుంచి 27వ తేదీ దాకా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, ప్రతీ జిల్లా - మిగతా2లో

## కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి



- మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఇది పక్కా..
- 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం
- కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు.
- ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా, మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం.
- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి

ప్రజా జ్యోతి, హైదరాబాద్

బీఆర్ఎస్ శ్రేణులు వాస్తవాలు మాట్లాడుతుంటే.. అవి జీర్ణించుకోలేని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసహనంతో మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపైన కేసీఆర్ మండిపడ్డారు. 'ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారు. - మిగతా2లో



## కేసీఆర్ 14 నెలలు అజ్ఞాతంలో ఉన్నారు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అజ్ఞాతంలో ఉన్న కేసీఆర్‌కు అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్న
- బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా
- కేసీఆర్ సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా

2

## ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికీ అవకాశమివ్వాలని నిర్ణయం
- ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయం
- పది శాతం రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లకు అవకాశమివ్వాలని నిర్ణయం



ప్రజా జ్యోతి, హైదరాబాద్

గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) పై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు నేడు సమీక్ష నిర్వహించారు. అనధికార లేఔట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరిం చేందుకు తెచ్చిన ఎల్ఆర్ఎస్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వం - మిగతా2లో



## ఏటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?

- పలు డిజైన్‌లను సిఎంకు చూపించిన అధికారులు
- ఈ కార్డుల కోసం షార్ట్ టెండర్లను పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధం
- కార్డుల పంపిణీపై వేగం పెంచిన ప్రభుత్వం

ప్రజా జ్యోతి, హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై వేగం పెంచింది. అందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు ఎలా ఉండాలి, డిజైన్లు, రేషన్ కార్డులపై ఫ్యామిలీ ఫొటోలు ఉండాలా? వద్దా అనే వాటిపై సిఎం రేవంత్ రెడ్డితో అధికారులు చర్చిస్తున్నారు. ఒకవేళ కుటుంబసభ్యుల ఫొటోలు లేకపోయినా కుటుంబ సభ్యుల పేర్లు మొత్తం ఇందులో ఉంటాయని అధికారులు పేర్కొంటు న్నారు. కార్డు వెనుకవైపు అడ్రస్, రేషన్ షాపు నెంబర్, ఇతర వివరాలు కూడా ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తమిళనాడు, కేరళ లాంటి తదితర రాష్ట్రాల్లో రేషన్ కార్డు తరహాలో ప్రభుత్వం ఇక్కడ రేషన్‌కార్డు తీసుకురాబోతున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పాత కార్డుల్లా కాకుండా స్మార్ట్ కార్డు రూపంలో ఏటిఎం కార్డు సైజులో అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ మేరకు కార్డుల డిజైన్‌ను అధికారులు రెడీ చేస్తున్నారు. ఒకవైపు సిఎం ఫొటో, మరోవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఫొటో, మధ్యలో ప్రభుత్వ లోగో ఉంటుందని అధికారికవర్గాల సమాచారం. ఇప్పటికే పలు రేషన్ కార్డు డిజైన్లను అధికారులు సిఎంకు చూపించారు. అయితే, ముందుగా లక్ష కొత్త రేషన్ కార్డులు - మిగతా2లో

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుడదు

- కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కృష్ణా జలాల వినియోగం పర్యవేక్షణకు టెలీమెట్రీని ఏర్పాటు చేయాలి
- మేడిగడ్డపై విచారణనువేగంగా పూర్తిచేయాలి
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు నిధులు ఇవ్వాలి
- రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలి
- జలమంత్రుల సమావేశంలో నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి




ప్రజా జ్యోతి, హైదరాబాద్

కృష్ణా జల వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని నీటి పారుద ల, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. మూసీ నది, నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ఉదయపూర్‌లో నిర్వహించిన 2వ అఖిల భారత రాష్ట్ర జల మం త్రుల సమావేశం 2025లో ఆయన తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. శ్రీశైలం ఆనకట్ట, నాగార్జున సాగర్ కుడి గట్టు నుండి కృష్ణా నది నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా మళ్లించకుండా ఆపడానికి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. కృష్ణా నది నీటి వినియోగాన్ని పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన పట్టుబట్టారు. తెలంగాణకు హక్కుగా ఉన్న వాటాను కాపాడటానికి కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ కేసును - మిగతా2లో

# నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదు అది మానవాళి మనుగడకు జీవనాధారం

-మొదటిపేజీ తరువాయి

మంత్రుల రెండో సదస్సులో మంత్రి సీతక్క పాల్గొని ప్రసంగించారు.కేంద్ర జల శక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అన్ని రాష్ట్రాల మంత్రులు పాల్గోన్న సదస్సులో, తెలంగాణ అమలవుతున్న మిషన్ భగీరథ, ఇతర తాగు నీటి పథకాలను వివరించడంతో పాటు రాష్ట్ర అవసరాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. దేశ స్వాతంత్రం నుంచి నేటి వరకు దేశంలో, తెలంగాణ ప్రాంతంలో తాగు నీటి సరఫరా కోసం ఆయా ప్రభుత్వాలు చేపట్టిన చర్యలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. మారిన జీవన పరిస్థితులు, ప్రజల అవసరాల నేపథ్యంలో ఊరుమ్మడి బావి నుంచి ఇంటింటికి నల్లా ఏర్పాటు వరకు సాధించిన పురోగతిని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేయి కోట్ల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల వివరాలను ప్రస్తావించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నీరు కేవలం ఒక వనరు మాత్రమే కాదని.. అది మానవాళి మనుగడకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీటిని పొందడం ప్రజల ప్రాథమిక రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కుని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే అన్నారు. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో తాగు నీటి కొరతను తీర్చేందుకు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ తాగు నీటి సరఫరాను పెంపొందించడంలో పంచవర్ష ప్రణాళికలు ఎంతో దోహద పడ్డాయని మంత్రి సీతక్క గుర్తు చేశారు. కేంద్రంలో గత ప్రభుత్వాలు ముందు చూపుతో వ్యవహరించడం వల్ల 1980 నాటికే.. 83% గ్రామీణ ప్రాంతాలకు కనీసం ఒక తాగునీటి వనరు అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ నేషనల్ డ్రింకింగ్ వాటర్ మిషన్ ( నేషనల్ రూరల్ డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు సురక్షితమైన మంచినీటిని అందించడానికి కృషి చేసాయని తెలిపారు. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి నల్లా నీల్లిచ్చే పథకాన్ని అమలు పరుస్తోందన్నారు మంత్రి సీతక్క.ప్రతి వ్యక్తికి సురక్షిత మంచి నీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రాంతంలో (గ్రామీణ నీటి సరఫరా ) వ్యవస్థను వేల కోట్ల ఖర్చుతో అప్పటి ప్రభుత్వాలు బలోపేతం చేశాయని గుర్తు చేశారు సీతక్క. ఇందులో బాగంగా 1,59,312 చేతి పంపులను, 14,054 సింగిల్ విలేజ్ స్కీమ్‌లు , 149 మల్టీ విలేజ్ స్కీమ్‌లు, వేలాది పైప్డ్ వాటర్ సప్లై ( స్కీంలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, లక్షలాది నల్లా కనెక్షన్లతో ప్రజల తాగు నీటి అవసరాలు తీర్చాయన్నారు. అయితే గతంలో ఉన్న తాగు నీటి సరఫరా పథకాలు, మౌలిక సదుపాయాలను అనుసంధానం చేస్తూ ప్రతి మనిషికి రోజుకు సగటున వంద లీటర్ల నీటిని సరఫరా చేసే లక్ష్యంతో మిషన్ భగీరథ పథకం 2016 లో మొదలయ్యిందని చెప్పారు. రూ. 28 వేల కోట్ల రుణాలతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది, మరింత పటిష్ట పరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నాం..

తమ ప్రభుత్వం తాగునీటి స్థిరీకరణ లక్షంగా పనిచేస్తుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి నీటిని సరఫరా చేసే క్రమంలో కొన్ని సార్లు సమస్యలు తలెత్తుతున్నాయని, ఆయా రిజర్వాయర్లలో నీటి కొరత తలెత్తినప్పుడు మిషన్ భగీరథ వ్యవస్థ నిరూపయోగంగా మారే ప్రమాదం ఉందన్నారు. అందుకే లోకల్ సోర్స్ లను వినియోగించుకునేందుకు వీలుగా సమీపంలోని నీటి వనరులను గుర్తించి తాగు నీటి అవసరాలను వాడుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉదాహరణకు, తన ములుగు నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు, గూడాలకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలేరు రిజర్వాయర్ నుండి తాగునీటిని పంపింగ్ చేస్తున్నారని?అక్కడ, నీటి మట్టం తగ్గినప్పుడు ఎక్కువ దూరం పంపింగ్ చేయడం సాధ్యం కావడం లేదన్నారు. అందుకే తన నియోజకవర్గానికి సమీపంలో ఉన్న ఉన్న పాకాల సరస్సు వద్ద ట్రీట్ మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. వేయి కోట్ల వ్యయంతో అనేక నియోజకవర్గాలకు తాగు నీరిచ్చేలా 18 ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు.గత వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా స్థానిక వనరుల నుంచి నీటిని ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చించిందన్నారు. భారీ వర్షాల కారణంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మిషన్ భగీరథ పైపులైన్లు తీవ్రంగా దెబ్బతిన్నా?తాత్కాలిక ప్రాతిపదికన స్థానిక వనరుల నుండి తాగు నీటిని అందించడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పారు. మిషన్ భగీరథ ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టినట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మొబైల్ యాప్ ద్వారా నీటి సరఫరా, నిర్వహణ వ్యవస్థను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఫిర్యాదుల స్వీకరణ కోసం 24గంటల పాటు పనిచేసేలా టోల్ ఫ్రీ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించడంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అయితే మిషన్ భగీరథను మరింత పటిష్టపరించేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కేంద్రం ఆర్థిక చేయుత నివ్వాలని కోరారు మంత్రి సీతక్క.మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ. 28 వేల కోట్లను బ్యాంకుల నుంచి రుణాల రూపంలో తీసుకున్నామన్నారు. ఏటా రూ. 1,185 కోట్లను వార్షిక వడ్డీ ల రూపంలో చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇవి కాకుండా నిర్వహణ, విద్యుత్ ఖర్చుల కోసం ఏటా రూ. 1,527 కోట్లను వెచ్చిస్తున్నామని తెలిపారు. బ్యాంకులకు వార్షిక చెల్లింపులు, కొత్త ప్రాజెక్టులు, కనెక్షన్ల కోసం మొత్తంగా ఏటా రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ ప్రభుత్వం వేల కోట్లు వెచ్చిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలే తప్ప ఇప్పటి వరకు నిధులు రాలేదని మంత్రి సీతక్క గుర్తు చేసారు. అందుకే గతంలో నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన చేసిన విధంగా కనీసం రూ. 16 వేల కోట్లను తెలంగాణకు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు మంత్రి సీతక్క.

# భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

-మొదటిపేజీ తరువాయి

కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని నేతలకు సూచించారాయన. ఏప్రిల్ 10వ తేదీన పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. అలాగే.. ఏప్రిల్ 27వ తేదీన భారీ బహిరంగ సభ ఉంటుందని ఆయన కేడర్‌కు తెలిపారు. అలాగే బహిరంగ సభ తర్వాత పార్టీ సంస్థాగత కమిటీలను వేయాలని నిర్ణయించిన ఆయన.. ఆ కమిటీలకు ఇంఛార్జిగా సీనియర్ నేత హరీష్ రావుకు బాధ్యతలు అప్పజెప్పారు. అలాగే పార్టీ అనుబంధం సంఘాల పటిష్టతకు సీనియర్ నేతలతో కమిటీలు వేయనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఉంటాయని ప్రకటించారు. త్వరలో పార్టీలో సమూల మార్పులు ఉంటాయి. శిక్షణా తరగతులు నిర్వహిస్తాం. మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తాం. డీలిమిటేషన్‌తో అసెంబ్లీ స్థానాలు 160 అవుతాయి. అందులో మహిళలకు 53 సీట్లు కేటాయిస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ.. ఇప్పుడు అభివృద్ధిలో వెనక్కి పోతోంది. గత గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను అస్థితికి తీసుకెళ్తున్నారు. మరోసారి దోపిడీ, వలసవాదుల బారిన పడకుండా కాపాడుకోవాలి. ఈ 25 ఏళ్ల స్ఫూర్తితో కార్యకర్తలు మళ్లీ పోరాడాలి. బీఆర్ఎస్.. తెలంగాణ అస్థిత్వ పార్టీ. బీఆర్ఎస్ అంటే ఒక్కసారి ఓటమితో కొట్టుకుపోయే పార్టీ కాదు. తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతోంది. భవిషత్తులో కాంగ్రెస్ మళ్లీ గెలవదు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. ప్రజల కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు పని చేయాలి. భవిష్యత్తు బీఆర్ఎస్‌దే. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యం.

**ఉప ఎన్నికలు గ్యారెంటీ**

తెలంగాణలో ఉప ఎన్నికలు ఖచ్చితంగా వస్తాయని పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై వేటు పడడం ఖాయం. ఈ అంశంపై నేనే లాయర్లతో మాట్లాడా. తెలంగాణలో త్వరలోనే ఉప ఎన్నికలు రాబోతున్నాయి అని అన్నారాయన.

**ఒగ్రకండిరా బాబూ..**

సుమారు ఏడు నెలల తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రావడంతో అక్కడ కోలాహలం నెలకొంది. అయితే.. కేసీఆర్ కార్యాలయానికి చేరుకున్న సమయంలో కేడర్ మధ్య తోపులాట చోటు చేసుకోగా.. ఆయన ఇబ్బంది పడ్డారు. కార్యకర్తలంతా ఆయన్ని చుట్టుముట్టి 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన ఒకింత అసహనానికి లోనయ్యారు. 'ఒగ్రకండిరా బాబూ.. మీకు దండం పెడతా..' అంటూ పిలుపు ఇచ్చారు. అయినా కేడర్ చల్లారలేదు. ఈ క్రమంలో తోపులాట చోటు చేసుకోగా.. ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**తెలంగాణ భవన్‌కు కేసీఆర్ వస్తుండటంతో కోలాహలం**

**కేసీఆర్ పాస్‌పోర్ట్ రెన్యువల్**

అంతకు ముందు .. కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నగరానికి వచ్చారు. ముందుగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిప్లోమేటిక్ పాస్‌పోర్టును అప్పగించి.. సాధారణ పాస్‌పోర్టును రెన్యువల్ చేసుకున్నారాయన. ఆ టైంలో భార్య శోభ, మాజీ ఎంపీ సంతోష్‌లు వెంట ఉన్నారు. అక్కడి నుంచి బంజారాహిల్స్ నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు.

## సిలికాన్ సిటీలో దాహం కేకలు

**బెంగళూరు :** ఎండా కాలం రాక ముందే బెంగళూరు తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. వాటర్ ట్యాంకర్ రేటు రూ. 750 నుంచి 1200కి పెంచింది కర్నాటక సర్కార్. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ అయితే..రూ. 6 వేలు వసూలు చేస్తున్నారు. దూరం పెరిగితే రేటు భారం మరింత పెరిగిపోతోంది. ఇక నగరంలో తాగునీటి వాడకంపై ఆంక్షలు విధించారు. వాటిని ఉల్లంఘిస్తే పెనాల్టీ వేస్తున్నారు. ఆ తప్పును రిపీట్ చేస్తే?డబుల్ పెనాల్టీలతో వాయిస్తున్నారు. చుక్క నీటిని కూడా ఒడిసి పట్టుకుని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచిస్తోంది కర్నాటక సర్కార్.వేసవి వచ్చేసరికి బెంగళూరులో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాగునీటిని పొదుపు చేసే చర్యల్లో భాగంగా బెంగళూరు జలమండలి సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగిస్తే రూ.5 వేలు జరిమానా వేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. వాహనాలను శుభ్రం చేసేందుకు, గార్డెనింగ్ కోసం, రోడ్లు-భవన నిర్మాణ పనులకు తాగునీటిని వినియోగించినా? సినిమా థియేటర్లు, మాల్స్‌లో ఇతర అవసరాలకు వాడినా జరిమానా తప్పదని ఉత్తర్వుల్లో హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి వాటర్ బోర్డ్ చట్టంలోని సెక్షన్ 109 ప్రకారం జరిమానా విధిస్తారు. పదేపదే అదే తప్పు చేస్తే మరో రూ.5 వేలు అదనంగా జరిమానా పడుతుంది అని సిటీ వాటర్ బోర్డు స్పష్టం చేసింది.ఫిబ్రవరిలోనే ఎండలు మండిపోతున్నాయి. ఇక మార్చి వస్తే?మూర్ఛ పోయే రేంజ్‌లో ఎండలు దంచి కొడతాయి. ఇక మే, జూన్ నెలల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఇప్పటికే బెంగళూరులో తాగు నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. ఇక గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాగేందుకు సరిపడా నీరు లేక సిలికాన్ సిటీ వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకొని కర్ణాటక సర్కార్ ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. తాగునీటిని వృథా చేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది.మంగళవారం నాడు బెంగళూరులో గరిష్ట ఉష్ణోగ్రత 31 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఈమధ్య కాలంలో వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు ఎండిపోయినట్లు సిటీ వాటర్ బోర్డు తెలిపింది. రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వాడుకోవాలని సూచించింది.గత వేసవిలో బెంగళూరు మహానగరం తీవ్రమైన తాగు నీటి సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో?నగర ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. అప్పట్లో నగరం రోజుకు 300 నుంచి 500 మిలియన్ లీటర్ల మంచినీటి కొరతను ఎదుర్కొంది.

## భూమి వైపు దూసుకువస్తోన భారీ గ్రహశకలం

**హ్యూస్టన్ :** అంతరిక్షంలో ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకువస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్‌లోనే ఆ గ్రహ శకలాన్ని గుర్తించామని, దానిని 2024 వైఆర్4గా వ్యవహరిస్తున్నామని వారు తెలిపారు. ఆ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం ఒక శాతం ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు తాజాగా ఆ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఆ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22న భూమిని తాకవచ్చునని వారు సూచిస్తున్నారు.ఈ ఏడాది జనవరి 29న మరొకసారి 2024 వైఆర్4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం ఒక శాతం ఉన్నట్లు తేలిందని వారు చెబుతున్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఆ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని వారు తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు...

## హరీశ్ రావుకు ఊరట

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు ఈరోజు స్టే విధించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోర్టు స్పష్టం చేసింది. తన ఫోన్‌ను ట్యాప్ చేశారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వివిధ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను అరెస్టు చేశారు. అతను హరీశ్ రావు వద్ద గతంలో పని చేశాడు. తనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును క్వాష్ చేయాలని హరీశ్ రావు, రాధాకిషన్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో హరీశ్ రావును అరెస్టు చేయవద్దని హైకోర్టు గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్ధార్థ లూథ్రా వస్తారని పీపీ కోర్టుకు తెలిపారు. లూథ్రా మరో కేసులో బిజీగా ఉన్నందున సమయం కావాలని కోరారు. దీంతో హైకోర్టు తదుపరి విచారణను మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## మాకు అధికారమే పరమావధి కాదు

అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన తమకు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఆధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవం ప్రజా ఉత్సవంగా నిర్వహించాలని తమ పార్టీ నిర్ణయించిందని వెల్లడించారు. ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ మన తెలంగాణ అని ఆయన అన్నారు. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి పార్టీ సమావేశంలో గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. రానున్న కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే తమ పార్టీకి ముఖ్యమని కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని నేటి సమావేశంలో నిర్ణయించామని అన్నారు. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు.

## ఎల్ఆర్ఎస్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. గత నాలుగేళ్లుగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా క్రమబద్ధీకరణకు అవకాశమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పది శాతం ప్లాట్లు రిజిస్టరైన లేఔట్లలో మిగిలిన ప్లాట్లను కూడా క్రమబద్ధీకరించుకోవడానికి అవకాశమివ్వాలని నిర్ణయించింది. నిషేధిత జాబితాలోని భూముల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద చెల్లింపులు జరిపి ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రాలకు వరద సాయం నిధులు

**న్యూఢిల్లీ :** గత ఏడాది సంభవించిన వరదలకు సంబంధించిన వరద సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ 5 రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు నాగాలాండ్, ఒడిశా, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ కేంద్రం ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడం సహా కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన రాష్ట్రాలకు కలిపి నిధులు కేటాయించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం లో భాగంగా 27 రాష్ట్రాలకుగానూ రూ.18,322.80 కోట్లు విడుదల చేసింది. అదే విధంగా నుంచి 18 రాష్ట్రాలకు 4,808.30 కోట్లు కేంద్రం అందించింది. తాజాగా కేంద్రం అదనంగా కేటాయించిన మొత్తం రూ.1554.99 కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.608.08 కోట్లు, రూ. తెలంగాణకు రూ.231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ.255.24 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తోంది. ఈ క్రమంలో గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన 5 రాష్ట్రాల ప్రజలకు సహాయం చేయడానికి హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలోని కమిటీ నిధులు కేటాయించింది. గత ఏడాది కొండచరియలు విరిగిపడటం, వరదలు, ఆకస్మిక వరదలు, తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద ఉన్నత స్థాయి కమిటీ రూ.1554.99 కోట్ల అదనపు నిధులు కేటాయిస్తూ వారికి శుభవార్త చెప్పింది. అమిత్ షా నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ తాజాగా కేటాయించిన ఈ అదనపు సాయం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు విడుదల చేసిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నిధుల కంటే ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం వాఅఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు ఇవ్వగా, కింద 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు నిధి నుంచి 14 రాష్ట్రాలకుగారూ రూ. 2208.55 కోట్లు, జాతీయ విపత్తు నిధి నుంచి 8 రాష్ట్రాలకుగానూ కేంద్రం ఇదివరకే రూ. 719.72 కోట్లు విడుదల చేయడం తెలిసిందే.విపత్తులు సంభవించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు విపత్తు నష్టం అంచనాకు మంత్రులు, అధికారుల బృందాలను పంపి రిపోర్ట్ తెప్పించింది. ఆ వివరాలు పరిశీలించిన కమిటీ ఆయా రాష్ట్రాల్లో సంభవించిన నష్టానికిగానూ అదనపు వరద సాయంపై ప్రకటన చేసింది. ఎన్డీఏ మిత్రపక్షాలలో ఏపీ, బిహార్ లకు అధిక వాటా కేటాయించారని తెలంగాణకు తక్కువ కేటాయించారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

## ఎటిఎం కార్డ్ సైజులో కొత్త రేషన్ కార్డు?

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. వీటి కోసం షార్ట్ టెండర్లు పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజాపాలన, గ్రామసభలు, మీసేవ, కులగణనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా కోడ్ లేని జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఎం ఆదేశించిన నేపథ్యంలోనే అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## కేసీఆర్ 14 నెలలు అజ్ఞాతంలో ఉన్నారు

14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న కె. చంద్రశేఖర రావుకు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎలా కనిపిస్తుందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఆయన సీజనల్ రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకు రాలేదని విమర్శించారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూ భారతి బిల్లు, మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కేసీఆర్ హాజరు కాలేదని మండిపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కూడా కేసీఆర్ రాలేదని గుర్తు చేశారు. మేం ఏదైనా తప్పులు చేస్తే ఎత్తి చూపాలని ప్రజలు కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ప్రజాతీర్పును గౌరవించింది లేదన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల కాలంలో తెలంగాణలో తిరోగమనంలోకి ఎలా వెళ్లిందో తెలుస్తుందనే రావడం లేదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ సమాజం ఆయనను క్షమించదని అన్నారు.

## కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ప్రచారం చేయడం సరైంది కాదు. ఇది ఖండించ దగ్గ విషయం' అని సీరియస్ టోన్‌తో అన్నారాయన. అయితే.. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదని.. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు. కేసీఆర్ చేసిన ఆ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. 'కేసీఆర్‌కు ప్రజాస్వామ్యం అంటే విలువ లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో రెండు హామీలను అమలు చేసాం. పంట బోనస్ , రైతు భరోసా పెంపు , 55 వేల ఉద్యోగాలు, డీఎస్సీ పోస్టింగులు ఇలా చెప్పుకుంటే పోతే అనేకం చేశాం. ఇంకా చేస్తాం. కేసీఆర్ వ్యాఖ్యల్లో అసహనం తప్ప మరొకటి కనబడటం లేదు. అధికారం దరిదాపుల్లో కనబడక పోవడంతోనే కేసీఆర్‌లో అసహనం ఎక్కువై ఇలా మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తారు... ఇది పక్కా. ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా పాత పథకాలను ఒక్కటి కూడా రద్దు చేయకుండా ,మేము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. కేంద్రం ఇంకా సహకరిస్తే.. మరింత అభివృద్ధి చేస్తాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కేసీఆర్ కలిసి రావాలి. తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళ్తాం.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుడదు

-మొదటిపేజీ తరువాయి

త్వరగా పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన, చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల పూడికతీత ఖర్చులను కేంద్రమే భరించాలని మంత్రి కోరారు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ప్రాజెక్టులకు అందించే మద్దతుకు అనుగుణంగా మేడిగడ్డ ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్ట భద్రతా అథారిటీ విచారణను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర చట్రం ప్రకారం ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులలో పూడికతీత ప్రయత్నాలను ప్రారంభించిందని, ఈ చొరవలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం కోరిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై దర్యాప్తు గురించి, విచారణ చాలా నెలలుగా పెండింగ్‌లో ఉందని, త్వరితగతిన పూర్తయ్యేలా జల్ శక్తి మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలన్నారు. హైదరాబాద్ ద్వారా 55 కి.మీ నదిని కవర్ చేసే తెలంగాణ ప్రతిష్టాత్మకమైన మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టను హైలైట్ చేస్తూ గంగా, యమునా పునరుజ్జీవన ప్రాజెక్టులకు అందించిన సహాయం మాదిరిగానే పూర్తి ఆర్థిక సహాయం అందించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రాన్ని కోరారు.

## బీజేపీ, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరికలు

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించాలని ఆదిలాబాద్ అసెం బ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం, ప్రజా సేవా భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు లోక ప్ర వీణ్‌రెడ్డి, బూర్ల శంకరయ్య, సా యబ్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నుండి రామాగౌడ్, విఠల్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, సాగర్ గౌడ్, వే ణుగోపాల్, ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే రాహు ల్ ఆధ్వర్యంలో మహాలక్ష్మ వాడ నుండి బీఆర్ఎస్‌కు చెం దిన చంద్రకాంత్, అడ్వకేట్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో న్యాయ వాది జాదవ్ రవికిరణ్ హస్తం తీర్థం పుచ్చుకున్నారు. వీరంద రికీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీని వాసరెడ్డి కండువాలు కప్పి పా ర్టీలోకి సాదరంగా స్వాగతిం చారు. కష్టపడి పనిచేసిన వారి కి కాంగ్రెస్‌లో తప్పకుండా గు ర్తింపు ఉంటుందని, స్థానిక సం స్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచే యాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ ఆవుల వెంకన్న,నాయకులు కొండూరి రవి, మానే శంకర్, ఎం.ఏ క య్యుమ్, అశోక్, రాహుల్ జమ్దడే, వసంత్, అడ్వకేట్ భావన సింగ్ ఠాకూర్ తదిత రులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు డిమాండ్**



**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20. :** సిర్పూర్ టి మండలంలోని పారిగాం గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జై శివాజీ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19 న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, గతంలో తాను అసెంబ్లీ సాక్షిగా ఈ విషయాన్ని లేవనెత్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 19ని సెలవుదినంగా ప్రకటించి, అధికారికంగా జయంతిని నిర్వహించాలని డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో హైందవ ధర్మ పరిరక్షణ కోసం యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కర్య క్రమంలో అరే కుల సంఘం మండల అధ్యక్షులు చన్క పురే శంకర్, గౌరవ అధ్యక్షులు ఎల్ములే శంకర్, ఉపాధ్యక్షులు బోట్టుపల్లి మోహన్, శ్యామ్ రావ్, ఎల్ములే కిషోర్, భరత్ రమేష్ భగవాన్,అశోక్,ఎల్ములే గణేష్, తోర్ రవీందర్,మానెపల్లి డోనూ, టుస్సే దౌలత్, వొడ్డేటి.నానయ్య, ఎల్ములే నందాజీ, తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా గొంతుక వినిపించాలంటే... బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించాలి







బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజున బెజ్జూర్, దహెగాం, పెంచికల పేట్ , సిర్పూర్ మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు. సమావేశానికి మండల అధ్యక్షులు లావణ్య, ధనుంజయ్, జాడి తిరుపతి, రాజేష్ ఆధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి, అశోక్ ఆర్యా, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యావ్యవస్థలో పెను మార్పులు







నాణ్యమైన విద్య అందించేం దుకు యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎ డ్యుకేషనల్ కమిషనర్ కృష్ణ ఆదిత్య

**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19,)ప్రజా జ్యోతి):** తెలంగాణ విద్య వ్యవస్థలో ప్ర తిష్టాత్మకమైన మార్పులు తీసు కురావడం కోసం ప్రయో గాత్మ కంగా అడుగులు వేయడం జ రుగుతుందని ఈ క్రమంలోనే నాణ్యమైన విద్య అందించేం దుకు రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ని యల్ స్కూల్స్ ఏర్పాటు చేయ డం జరుగుతుందని ఇంటర్మీడి యట్ బోర్డ్ ఎడ్యుకేషనల్ కమి షనర్ కృష్ణ ఆదిత్య స్పష్టం చే శారు. సమీకృత గురుకుల పాఠ శాల (యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ) స్థల సేకరణ పై సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియేట్ ఎడ్యు కేషన్ కమిషనర్ కృష్ణా ఆదిత్య బుధవారం అదిలాబాద్ కలెక్టరే ట్ కు చేరుకున్నారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ కలెక్టర్ అభిలాష అభిన వ్, ఆసిఫాబాద్ అదనపు కలె క్టర్ దీపక్ తివారీ పూల మొక్క లు అందించి స్వాగతం పలికా రు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో స మావేశం నిర్వహించి అదిలా బాద్ రూరల్ నిషాన్ ఘాట్ ను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కృష్ణా ఆదిత్య మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థలో ప్రతిష్టాత్మక మైన మార్పులు తీసుకురావ డం కోసం ప్రయోగాత్మకమైన అడుగులు వేయడం జరుగు తుందని, ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రెండు సంవత్సరాలలో నిర్మించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం లక్ష్యం కాగా, ఈ సందర్భంగా బుధవారం కమీష నర్ కృష్ణాదిత్య ఉమ్మడి అది లాబాద్ జిల్లా కలెక్టర్లతో సమా వేశం నిర్వహించి మాట్లాడు తూ యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు సమీకృత గురుకుల పాఠశాల కు అవసరమైన స్థలాల సేకర ణ వేగవంతం చేసి రేపటి లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించతలపెట్టిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సము దాయం కోసం అదిలాబాద్ రూరల్ నిషాన్ ఘాట్ లో స్థ లాన్ని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారుల తో కలిసి క్షేత్రస్థా యిలో ఈ ప్రాంతాన్ని సందర్శిం చి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతా వరణం తదితర అంశాలను పరిశీలించారు. 20 ఎకరాల స్థ లం సమగ్ర వివరాలతో ప్రతిపా దనలు పంపాలని నిషాన్ ఘా ట్ లో 38 వ సర్వే నెంబర్ లో 20 ఎకరాల భూమిని సోషల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ వింగ్ కు (ఈఈటిజిఈడబ్లుఐడిసి) ను, నిర్దేశిత గడువులోగా పనులు ప్రారంభించే లా ప్రణాళికలు తయారు చేసి , ఎక్కడైతే స్థలా ల కేటాయింపు ప్రక్రియ పూర్త యిన చోట అనుమతులు, ఇతర పనులను వేగంగా చే యాలని ఆదేశించారు. ప్రతి పాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువు గా ఉన్నాయో లేదో ముందుగా పరిశీలించాలని సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ఛాం బర్ లో కమిషనర్ మాట్లాడు తూ ఇంటర్మీడియెట్ విద్య పై సమీక్షిస్తూ సీసీ కెమెరాలు గు రించి, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ సజా వుగా జరగడం, థియరీ ఎగ్జా మ్స్ ను పకడ్బందీ గా నిర్వ హించాలని డిఐఈ ఓ సి.రవీం దర్ కుమార్ ను ఆదేశించారు. ఏజీ ఎంసీ జిల్లా అధికారులతో కళాశాల లో హాజరు శాతం, స్లి ప్ టెస్టు లు, అడ్మిషన్ డ్రైవ్ గు రించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు క లెక్టర్ శ్యామలాదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కు మార్, ఉమ్మడి జిల్లా ఇంజనీ రింగ్ వింగ్ అధికారులు, తది తరులు పాల్గొన్నారు.



## పన్ను వసూలును వంద శాతం పూర్తి చేయాలి.







–అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి ). :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలలో జరుగుతున్న పన్నుల వసూలు, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్తి పన్నుతో సహా అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలని వ్యాపారస్తులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని ఆయన అన్నారు. సకాలంలో పన్నులను చెల్లించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దివ్యగార్డెన్ సమీపంలోని అర్బన్ పార్కును పరిశీలించి పార్కు అభివృద్ధికి పలు కీలక సూచనలు చేశారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా పార్కును తీర్చిదిద్దాలన్నారు. పార్కు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**బాసర ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** బాసర లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.. వేడుకల్లో పాల్గొని షివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు... శివాజీ జయంతి సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపిన బాసర మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావ్,పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కౌటా మాజీ సర్పంచ్ భోజరం పటేల్ లాబ్ది మాజీ సర్పంచ్ అమృత్ పటేల్, ఏ ఎం సి డైరెక్టర్ అల్జాపూర్ సుధాకర్, నాయకులు శ్యామ్ పటేల్ బాలపురం మహేష్ బాల మల్కన్న యాదవ్, జిడ్డు మల్లయ్య యాదవ్, కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు

## బాసరలో ఘనంగా చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు



**బాసర ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** బాసర మండల కేంద్రంలోని బాసర లో ఘనంగా ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు....స్థానిక శివాజీ చౌక్ వద్ద వీర శివాజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిన గ్రామస్తులు..

పాల్గొన్న మరాఠా సంఘం నాయకులు,గ్రామస్తులు...

భగవా ధ్వజారోహణ కార్యక్రమం...పాల్గొన్న మరాఠా సంఘం అధ్యక్షులు మారుతి పటేల్,బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్, మరాఠ సంఘం ఉపాధ్యక్షుడు జ్ఞాని పటేల్, మాజీ సర్పంచ్ లు దయాల లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ సతీశ్వర రావ్, గుణాజీ గంగాధర్,బత్తిరి ప్రసాద్,యోగేశ్వర్ దేశాయ్, శ్యాం పటేల్ అరుణ్ రాజు దేశాయ్, శ్రీను పటేల్,గణేష్ జాదవ్,ఆనంద్ ఇతర మరాఠా సంఘం సభ్యులు...

## పీఎం శ్రీ కార్యక్రమం లో భాగం గా విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్






**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త ఆదేశాల మేరకు ఉజ్వల భారతదేశం కోసం ప్రధానమంత్రి పాఠశాల లు (పీఎం శ్రీ)కార్యక్రమం లో భాగంగా అధికారులు విద్యార్థు ల కోసం క్షేత్ర పర్యటనలు (ఫీల్డ్ ట్రిప్స్) ప్లాన్ చేశారు. దీనిలో భాగంగా బుధవారం గుడిహ త్నూర్ లోని ప్రభుత్వ మోడల్ స్కూల్, ఉన్నత పాఠశాల, యాపాల్ గూడ విద్యార్థులు ఉట్నూర్ లోని ఐటిడిఏ ఉద్యా న నర్సరీని సందర్శించారు. వీరికి ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్ వివి ధ రకాల పంటలపై అవగాహ న కల్పించారు. మనం తినే ఆహారాన్ని, రైతులను గౌరవిం చాలని, రైతులు ఆరుగాలం కష్టపడితేనే మనకు ఆహారం లభిస్తుందని, రైతుల గొప్పత నాన్ని అందరూ తెలుసుకోవా లని ఈ సందర్భంగా కోరారు. విద్యార్థులు అడిగే పలు ప్రశ్న లకు సందీప్ కుమార్ సమాధా నాలు ఇచ్చారు. రోజువారి ఆహారంలో పండ్లు కూరగా య ల పాత్ర చాలా ప్రాముఖ్యమైన దని ఆరోగ్య సంరక్షణలో పం డ్లు, కూరగాయలు ఆకుకూర లు ఎంత గానో ఉపయోగపడ తాయని తెలిపారు. మామిడి, జామ, నిమ్మ, మునగ, సపోటా తోటల్లో తిరుగుతూ విద్యార్థు లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ కాలేజీ గుడిహత్నూర్ ప్రిన్సిప ల్, యపాల్ గూడ హై స్కూల్ హెడ్మాస్టర్, టీచర్లు, 500మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొ న్నారు.

## జనహిత అన్నపూర్ణ 314 వ సారి అన్నదాన కార్యక్రమం.

**శివిని ఆమని జ్ఞాపకార్థం అన్నదానం**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 314 వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంభించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 314 వ సారి దాత కీ.శే. శివిని ఆమని తృతీయ మాసం సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భర్త అరుణ్ కుమార్ కుమార్తెలు సోని,రుచిత, కమలేష్ కుమారి,మనుమరాండ్లు తాశి, శాన్వీ, రియా, ఆద్య మనుమడు విఘ్నేష్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ హోటల్ యూనియన్ అధ్యక్షుడు రేగుంట రాజలింగు దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పేరుకు మాత్రమే 2డికో మిషన్




- -తుప్పు పట్టిన 2డీకో మిషన్ గద్వాల జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో
- -గర్భవతులకు అల్ట్రా సౌండ్ స్కాన్ తీయవలసి ఉంది కానీ రేడియాలజిస్ట్ లేరు
- -ప్రైవేటు స్కాన్లకు పంపుతున్న గవర్నమెంట్ డాక్టర్లు
- -ఇబ్బందులకు గురవుతున్న గర్భవతులు
- -జిల్లా ఆస్పత్రి వైపు చూడని నాయకులు




**గద్వాల (ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 19:జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు గుండెకు సంబంధించిన ముఖ్యమైన టెస్ట్ చేయడం కోసం 2 డీకో కానీ ఈ మిషన్ గద్వాల ఏరియా జిల్లా ఆసుపత్రి కి జూలై 2023 రోజు ప్రారంభించారు.కానీ 2డీ కో సంబంధించిన టెక్నీషియన్ ఇంతవరకు ఆసుపత్రికి అపాయింట్ కాలేదు,టెక్నీషియన్ లేనందువలన గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడానికి మిషన్ వాడకంలో లేదు 2023 నుండి 2డి కో మిషన్ వాడకం చేయకపోవడం వలన ఖరీదైన ఈ మిషన్ తుప్పు పట్టడానికి చేరువలో ఉందని కొందరు అంటున్నారు.మరియు ముఖ్యంగా గర్భవతులకు అల్ట్రా సౌండ్ స్కాన్ చేయవలసి వస్తుంది కానీ స్కాన్ కానీ ఆల్ట్రా సౌండ్ స్కాన్ తీయడానికి రేడియాలజిస్ట్ డాక్టర్ లే రు,రేడియాలజిస్ట్ లేనందువల్ల ప్రైవేట్ స్కాన్లకు పేషంట్లను డాక్టర్లు పంపడం జరుగుతుంది,ఈ జనరేషన్ లో చాలామందికి పిల్లలకు, వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయి,గుండెకు సంబంధించిన ముఖ్యమైన టెస్ట్ పరీక్షల్లోనే గుండెకు సంబంధించిన విషయాలు వెల్లడవుతాయి.కాబట్టి టెక్నీషియన్ను మరియు గుండెకు సంబంధించిన డాక్టర్ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేటట్లు జిల్లాలోని ప్రజాప్రతినిధులు చొరవ చూపి మన గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రినీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్యశాఖ మంత్రిని గద్వాల ఎమ్మెల్యే ను, ప్రజాప్రతినిధులను గద్వాల ప్రజలు కోరుతున్నారు.

# కులమతాలకు అతీతంగా శివ స్వాముల సేవలు అభినందనీయం






**-ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** కుల మతాలకు అతీతంగా పాద యాత్రలో శ్రీ శైలం వెళ్తున్న శివ స్వాములకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయ భవన ప్రాంగణం లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ మరియు షాహిస్తా న్యూ లైఫ్ హాస్పిటల్ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో మైనారిటీ యూత్ సహకారంతో కాలినడకన శ్రీశైలం వెళుతున్న శివ స్వాములకు ఉచితంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు మరియు పండ్లు, పానీయాలు,అల్పాహార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కాలినడకన శ్రీశైలం వెళ్తున్న శివ భక్తులకు కుల మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు.అనంతరం శివ స్వాములకు టాబ్లెట్లు,పండ్లు,జ్యూస్ ఇచ్చి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కావాలి శీను,తీగల సునేంద్ర,ఎం .డి.నిజామ ుద్దీన్, జక్కా రాజు,బాదం నరేందర్,మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# ఉదండపూర్ బాధితుల పరిహారం చెల్లించాలంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని రైతు ఆత్మహత్యాయత్నం..




- -ప్రభుత్వం పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని బిక్షాటనకు కదిలిన ఉదండాపూర్ బాధితులు
- -జడ్చర్ల ఆర్ అండ్ బి హత్య గృహం వద్ద అడ్డుకున్న పోలీసులు
- -దీంతో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసిన రైతు అడ్డుకున్న పోలీసులు





**జడ్చర్ల : ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం తమకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలంటూ పట్టణంలోని భిక్షాటనకు కదిలిన ఉదండాపూర్ ముంపు బాధితులను జడ్చర్ల అతిథి గృహం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రైతులు అతిథిగృహం వద్దే బేటాయించి ఆందోళన చేపట్టారు. ఓ రైతు అక్కడే బైఠాయించి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. దీంతో ఒక్కసారిగా గందరగోల వాతావరణం నెలకొంది.మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ సమీపంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు ముంపు బాధితులు తమకు ప్రభుత్వం పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలంటూ గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ముంపు బాధితులంతా బుధవారం జడ్చర్ల పట్టణ కేంద్రంలో బిక్షాటనకు కదలడంతో ఎలాంటి అనుమతులు లేవంటూ జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం వద్ద పోలీసులు వారిని అడ్డుకోవడంతో బాధితులు అక్కడే బైఠాయించి ఆందోళనకు దిగారు. ఇది ఇలా ఉండగా రైతు మల్లయ్య ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడంతో అప్రమత్తమైన పోలీసులు అతన్ని పక్కకు తీసుకెళ్లారు. దీంతో ఒకసారిగా పరిస్థితి ఆందోళనకరంగా మారింది . దీంతో అగ్రహించిన సహచర రైతులు తమ ఆందోళనను తీవ్రతరం చేశారు దీంతో పోలీసులు రైతులకు ర్యాలీ తీయడానికి అనుమతించడంతో జడ్చర్ల పట్టణంలో బిచ్చటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తమకు అందించాల్సిన పరిహారం పూర్తి స్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అండగా ఉంటుంది

## భూసేకరణకు రైతులు సహకరించాలి.. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం అందిస్తాం





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** మక్తల్ - నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ సూచించారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల వర్క్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**గద్వాల (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 19:**జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూర్ గ్రామములో,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూడూరు గ్రామంలో ఎన్,ఆర్,జి ఎస్,ద్వారా వచ్చిన 10 లక్షల సిసి రోడ్ల పనులకు భూమి పూజ చేసి సిసి రోడ్ల వర్క్ పనులను ప్రారంభించిన పూడూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.మాజీ సర్పంచ్ లక్ష్మి కాంత్ రెడ్డి, చక్రధర్ రెడ్డి,రఘు నాయుడు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు యాకోబు,ప్రకాశం, బి,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# హర్ష సాయి టీం పేట సైబర్ మోసం




- -హర్ష సాయి టీం అంటూ 17వేలు కాజేసిన దుండగులు
- -మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన

**జడ్చర్ల ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గంలోని హర్ష సాయి మనుషులమంటూ సహాయం చేస్తామని నమ్మించి 17వేలు కాజేసిన ఘటన మిడ్జిల్ మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. బాధితుడి వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బరిగెల ఆంజనేయులు తండ్రి జంగయ్య గత సంవత్సరం జరిగిన ఓ యాక్సిడెంటులో తీవ్రంగా గాయపడ్డాడు, వివిధ హాస్పిటల్స్ లో ట్రీట్మెంట్ చేయించుకొని ప్రస్తుతం ఇంటి దగ్గరే ఉండి మందులు వాడుతున్నాడు, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంజనేయులు హర్ష సాయి ఇన్స్టాగ్రామ్ ఐడి లో సహాయం కావాలని కామెంట్ చేశాడు, ఇది గమనించిన దుండగులు హర్ష సాయి ఆఫీస్ నుండి మాట్లాడుతున్నామని 4లక్షల సహాయం చేస్తామని ఇన్స్టాగ్రామ్ లో ఆంజనేయులు ని నమ్మించారు, డాక్యుమెంట్ చార్జెస్, ఆఫీస్ బ్యాక్ ఎండ్ చార్జెస్ ఉంటాయని అవి మీరు అరేంజ్ చేసి మేము ఇచ్చిన నెంబర్కు మీరు ఫోన్ పే చేస్తే.. ఆ మరుక్షణమే మీకు సహాయాన్ని హర్ష సాయి టీం మీకు ఫోన్ పే ద్వారా పంపుతారని నమ్మబలికారు, ఇది నమ్మిన ఆంజనేయులు మంగళవారం సాయంత్రం వారిచ్చిన ఫోన్ నెంబర్కు ఐదు సార్లు 22వేల 500లను వారికి ఫోన్ పే ద్వారా పంపారు, సహాయం కోసం ఆంజనేయులు మళ్ళీ ఫోన్ చేస్తే కేవలం 5500 ఫోన్ పే చేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నారు, ఎన్నిసార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో మోసపోయానని గ్రహించిన ఆంజనేయులు పోలీసులను సంప్రదించాడు.

# సనాతన ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ






**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

ఛత్రపతి శివాజీ సనాతన ధర్మ పరిరక్షకుడని, గెరిలా యోధుడని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో మహారాజ్ చత్రపతి శివాజీ 395 జన్మదిన సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,కల్కి సినిమా దర్శకుడు నాగ్అశ్విన్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చత్రపతి శివాజీ విగ్రహం ధాతలుగా గ్రామ యువత ముందుకు రావడం సంతోషకరం గా ఉందని,ఇలాగే ప్రతి గ్రామంలో యువత గ్రామ అభివృద్ధిలో భాగం కావాలని అన్నారు.సనాతన ధర్మ పరిరక్షకుడు హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ గెరెలా యోధుడని, సనాతన ధర్మ పరిరక్షకడని,సర్వ మానవాళి దిక్సూచి అని కొనియాడారు.హిందూ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోనేందుకు యువత ముందుకు రావాలని అన్నారు.అనంతరం మంతటి చౌరస్తాలో ఛత్రపతి శివాజీ నూతన విగ్రహ ఆవిష్కరణ శంకుస్థాపన లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి,కొండా నాగేష్,పాపి రెడ్డి,శివాజీ యూత్ సభ్యులు,సింగిరెడ్డి ఇందుమతి,నర్సింహా రెడ్డి, కృష్ణారెడ్డి,వెంకట్ రెడ్డి,అఖిల్ రెడ్డి,హుస్సేన్, భూపతిరెడ్డి,రమేష్ గౌడ్,సత్తవరం అఖిల్ రెడ్డి,చందు,హబీబ్,హేమంత్ గౌడ్ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- 24/7వినియోగదారులకు అందుబాటులో..
- 1912 నంబర్ కు విస్తృతంగా ప్రచారం..
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్,24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు.విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లో వోల్టేజి,బ్రేక్ డౌన్స్,ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు, వైర్లు తదితరవి,విద్యుత్ బిల్లుల సమస్యలు అనగా : పేరు మార్పు,బిల్లులలో తేడాలు,బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న. విద్యుత్ మీటర్లలో సమస్యలు అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు.విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా నూతన సర్వీసు మంజూరు,సర్వీస్ క్యాన్సలేషన్.అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్న సమస్యలకు,అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందాలని కోరారు.ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు.అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు.వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.వినియోగదారుల అభిప్రా యం సైతం తీసుకోబడుతుందని పేర్కొన్నారు.ముఖ్యమైన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అదికారులను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యుత్ శాఖ మండల ఆధికారుల ఫోన్ నెంబర్లను తెలిపారు.


1)ములుగు: 9440814942
2)మల్లంపల్లి:8333923909
3)వెంకటాపూర్:9440814859
4)గోవిందరావుపేట:94408 14857
5)తాడ్వాయి:7901678229
6)ఏటూరునాగారం:94408 14867
7)కన్నాయిగూడెం :79016 78232
8)మంగపేట :9440814941
9)వాజేడు :9440159490
19) వెంకటాపురం :94408 1475

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**మంగపేట, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలం కమలాపురంలో నిడదవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య స్థాపనకై పోరాడిన వీరుడు, ధీరుడు,కాషాయ దళపతి,ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మానికై కట్టుబడి పోరాటం చేసిన మన చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతి హిందూ గుండెల్లో ఉంటాడు అని అన్నారు . హిందువుల పండుగ లాగానే శివాజీ జయంతి వేడుకలను హిందువు ప్రతి సంవత్సరము పండగ లాగా నిర్వహించుకోవాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్రీ శ్రీనివాస్,మిణుగు తిరుపతి, ఇస్లవత్ శివకుమార్, నిడద వోలు సాయి గౌతమ్, రాజు,నరేష్, చింటూ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ



**టేకుమట్ల ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండల కేంద్రంలోని స్థానిక చర్చి పాస్టర్ కుమారుడు అభిషేక్, నాగలక్ష్మి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు చిరు కానుక ఆశీర్వదించి ఆశీర్వదించిన మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు. వారివెంట మండల రాజుపటేల్,మచ్చ శ్రీకాంత్, మచ్చ సరోత్తం,సరికొమ్ముల రవీందర్,మాట్ల తిరుపతి,కొల్లురి సదానందం, మచ్చ రాజేష్,మాట్ల వెంకటేష్,ఏరివెల్లి రాజేష్,ఏరివెల్లి రమణయ్య, పాల్గొన్నారు.

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు



**మంగపేట, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):**ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కోడెల నరేష్ మాట్లాడుతూ భారతమాత మొగలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిలలాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డ పై పురుడు పోసుకుంది ఖడ్గం చేతపూని ప్రళయకాల రుద్రరూపాన్ని ధరించింది మొఘలుల సామ్రాజ్యాపు పునాధుల్ని బద్ధలుగొట్టింది దుర్గమమైన మార్గం లో ఓటమన్నదే లేకుండా ఒక్కో దుర్గాన్ని జయిస్తూ మహాసామ్రాజ్యాన్ని స్థాపించి భారతజాతికి ఉపిరిలూది కొత్త జవసత్వాలిచ్చింది ఆ శక్తి పేరే ఛత్రపతి శివాజీ ఆ కారణ జన్మడి కి మనం ఎంతో రుణపడి ఉంటామని ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ , ట్రస్ట్ సభ్యులు పందిరి మోహన్ ,మైల మల్లికార్జున్,మట్టం మహేష్, సీలోజు శ్రీనివాస్,నుతులకంటి కృష్ణ, భూక్య కుమార్, ఆదినారాయణ, సతీష్,మహేష్,వెంకటేష్ ,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు

హాజరైన ఆర్టికల్చర్ మరియు కెన్ బయోసైన్స్ ప్రతినిధులు

పలు విషయాలపై అవగాహన పొందిన మంగపేట రైతులు




**మంగపేట ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని రైతువేదికలో హార్టికల్చర్ మరియు కెన్ బయోసైన్స్ కంపెనీ ప్రతినిధులచే మండలంలోని పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ అధికారుల్ని కొప్పిరి లావణ్య హాజరువగా మండలంలోని పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు ఆర్టికల్చర్ అధికారుల్ని లావణ్య మాట్లాడుతూ రైతులు మొక్కకి కావలసిన పోషకాలు అందించడంతోపాటు సరిపడినంత నీరు అందించాలన్నారు.మంగపేట లో రైతులు పామ్ ఆయిల్ సాగు వైపు అడుగులేయడం అభినందనీయమని అధిక శ్రమ, అధిక పెట్టుబడి,ఎక్కువ మంది లేబర్ తో పనిలేని క్రాప్ పామాయిల్ అన్నారు.ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నందున సద్వినియోగపర్చు కొవలన్నారు.కంపెనీ ప్రతినిధి ఏరియా ఇంచార్జి శివకృష్ణ మాట్లాడుతూ వస్తున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగులో పాటించవలసిన మెలకువలను తెలిపారు.మూడు సంవత్సరాలు నిండిన తోటలో వివల్స్ వదలాల్సి ఉండగా ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున జూన్ నాటికి సమయం పొడిగించడం జరుగుతుందని రైతులకు వివరించారు.అనంతరం మండలంలోని కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని త్వరలోనే వెల్లడిస్తామన్నారు.భవిష్యత్తులో ఎక్కువ ప్లాంటేషన్ జరిగితే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కూడా అవకాశం ఉందన్నారు.రైతులు పండించిన పామాయిల్ గెలలను ఒక్కటి కూడా వదలకుండా ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు కె ఎన్ బయోసైన్స్ ద్వారా తామే కొనుగోలు చేస్తామని రైతులకు భరోసాని ఇచ్చారు. రైతులు పండించిన పంటను కేవలం కొనుగోలు కేంద్రం వరకు తరలిస్తే సరిపోతుందన్నారు. త్వరలో ములుగు జిల్లాలోనే ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందన్నారు ఆయిల్ ఫామ్ రైతుకు మంచి లాభదాయకమైన పంటని మరింత మంది రైతులు ఈ దిశగా పయణించాలని కోరారు.కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ముందస్తుగా వచ్చిన గెలలను తొలగించడం ద్వారా మొక్క ఎదుగుదల ఉంటుందన్నారు అనంతరం వచ్చే గెలలో ఆయిల్ శాతం ఉంటుందని ముందస్తు గెలలను తొలగించి రైతులు పంట దిగుబడిని అధికంచేసుకునేలా ఆలోచించాలన్నారు కొందరు రైతులు తమ అనుమానాలపై సమాధానం రావడంతో ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పలు ప్రశ్నలకు సమాధానం లభించిందని సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు సాంబశివరావు,అఖిల్, వ్యవసాయ విస్తరణ అధికారి గాయత్రి రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులు పరీక్షల ఆందోళనతో ఫలితాలు తారుమారు కావచ్చు

- లయన్: కెప్టెన్: డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానాచార్యులు





**పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్న వేళ కొందరు విద్యార్థినీవిద్యార్థుల్లో ఆందోళనలు, మానసిక ఒత్తిడులు పెరగడంతో వారి పరీక్షా ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని రిటైర్డ్ ప్రిన్సిపల్, బిఎస్సి కెమిస్ట్రీ పాఠ్య పుస్తక రచయిత, ప్రముఖ కాలమిస్టు లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు పర్వతగిరి మండలకేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో "పరీక్షల ఒత్తిడిని అధిగమించడం ఎలా ?" అనే అంశంపై అవగాహన కల్పిస్తూ మానసిక ఒత్తిడి లేదా ఆందోళన పెరిగితే అతిగా చెమట పట్టడం, జీర్ణ సంబంధ సమస్యలు, వాంతులు, నిద్రలేమి, చికాకు, విచిత్ర ప్రవర్తన, శ్వాస ఇబ్బందులు, గుండె అతిగా కొట్టుకోవడం, తలనొప్పి, ఏకాగ్రత లోపం, బీపీ పెరగడం, ప్యానిక్ అటాక్ లాంటివి విద్యార్థుల్లో కనిపిస్తాయని తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆశావహ మానసిక పట్టుదల లేదా ఒత్తిడి అవసరమవుతుంది, కాల పట్టిక వేసుకొని ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయిస్తూ ఇష్టంగా చదివితే ఆశించిన దానికన్న మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు. తాను కూడా 50 ఏండ్ల క్రితం పూర్వ విద్యార్థిగా 1975లో ఇదే పాఠశాల నుంచి 10వ తరగతి పూర్తి చేశానని సంతోషం వ్యక్తం చేస్తూ మన దినచర్య ఉదయం 4 లేదా 5 గంటలకు మొదలు కావాలని, రోజుకు కనీసం 8 గంటలు చదవడాన్ని అలవాటు చేసుకొని, క్రమశిక్షణతో ప్రతి గంటన్నరకు ఒక సారి స్వల్ప విరామం తీసుకుంటూ ప్రిపేర్ కావాలని సూచించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాక రమేశ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మడత భాస్కర్ తో పాటు 75 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక రమేశ్‌బాబు మాట్లాడుతూ పర్వతగిరి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన డా: బుర్ర మధుసూదన్ రెడ్డి లాంటి ఎందరో నేటి విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారని కొనియాడారు. పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఈ నెల రోజులు చాలా కీలకమని సమయాన్ని వృధా చేయొద్దని సూచించారు. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి హెచ్ ఎం చేతుల మీదుగా అందించారు. అనంతరం పిల్లలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

## హిందూధర్మ సామ్రాజ్య సంరక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్

మహనీయులను స్మరించుకుందాం..వారి అడుగుజాడల్లోనే నడుద్దాం

ఘనంగా మరాఠా యోధుని జయంతి వేడుకలు

చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి..ఘనంగా నివాళులర్పించిన మోటే ధర్మారావు



**మొగుళ్లపల్లి పిబ్రవరి 19 ప్రజాజ్యోతి :**మహనీయులను స్మరించుకొని వారి అడుగుజాడల్లోనే నడవాలని హిందూ హృదయ సామ్రాట్..హిందూ ధర్మ రక్షకుడు..హిందూ సామ్రాజ్య స్వరాజ్ కోసం రాక్షసుల్లాంటి ఢిల్లీ సుల్తానులతో, మొఘలాయిలతో యుద్ధం చేసి, హిందూ దేవాలయాలను, హిందూ మహిళలను రక్షించి మొఘల్ పాలకుల నుండి విముక్తి ప్రసాదించిన హిందూ సామ్రాజ్యాధిపతి, చత్రపతి బిరుదాంకితుడు, మరాఠా పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శివాజీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ తల్లి జిజియాబాయి బోధించిన మహనీయుల గాథలు విని అద్భుతమైన మహోన్నత వ్యక్తిత్వాన్ని ఆపాదించుకుని, తండ్రి షాహజీ ద్వారా పోరాట పటిమను, యుద్ధ విద్యలోని నైపుణ్యాలను అలవర్చుకొని 17 సంవత్సరాల వయసులోని హిందూ ధర్మ సంస్థాపన కోసం నడుం బిగించి..యుద్ధం చేసిన ఏకైక మరాఠా యోధుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ అని అన్నారు. ఔరంగజేబు లాంటి కీచకులు చత్రపతి శివాజీ మహారాజును ఆయన కొడుకుని చంపాలని ప్రయత్నించిన ఆయన తప్పించుకుని తిరిగి ఔరంగజేబుపైన యుద్ధం ప్రకటించి హిందూ సామ్రాజ్య విస్తరణ కోసం, హిందూ అభివృద్ధి కోసం, హిందూ మహిళల ఔన్నత్యాన్ని పెంచడం కోసం, మొఘలాయిలతో తీవ్రమైన పోరాటం చేశాడన్నారు.

## ఇసుక క్వారీ యజమాన్యం అక్రమంగా వసూలు చేసిన సొమ్ము రికవరీ చేయాలి


ప్రభుత్వాదాయాన్ని గండి కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నడుస్తున్నటువంటి ఇసుక క్వారీ యజమాన్యాలు ఇప్పటివరకు వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలని లేకుంటే వారి టెండర్లను రద్దుచేసి యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. పేదవాళ్లు చిన్న తప్పు చేస్తే అధికారులు కఠిన శిక్షలు వేస్తున్నారు. కానీ ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం చేస్తూ కోట్లల్లో దండుకొని తిరుగుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే కాకుండా మండలంలో ఇసుక క్వారీ లో కోట్లాది రూపాయలను అక్రమంగా వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని వసూళ్లకు పాల్పడిన క్వారీ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గవర్నమెంట్ ఆదాయాన్ని గండి కొట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 19,** మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ వీరాభిమానులు హిందూ సంఘాల నాయకులు చత్రపతి శివాజీ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. వెంకటేష్ గౌడ్ చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తల్లి జిజియాబాయ్ నేతృత్వంలో రామాయణ మహాభారతం వంటి గాథలు విని నేర్చుకొని ఉత్తమమైన వ్యక్తిత్వంతో తను నమ్మిన భవాని మాత ఆశీస్సులతో మారాట సామ్రాజ్య స్థాపనకై పూనుకొని హిందూ రాజ్యాన్ని దశదిశల వ్యాపింప చేసిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చరిత్రలో గొప్ప జాతీయవాదిగా ధర్మ రక్షకుడుగా నిలిచాడని మహిళలపై అపారమైన గౌరవం ఉండే చత్రపతి శివాజీ మహారాజ్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మూర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ కలవచర్ల కిషోర్ సాధ సదానందం అనుపమ మహేష్ సురేందర్ చింతల రాజేందర్ మహేందర్ బుర్ర అభిజ్ఞ తదితరులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అసెస్మెంట్







- జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ ను సందర్శించిన డిఎంహెచ్ఓ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ ను ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించారు.జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వల్ల,రోగి భద్రత,మెరుగైన వైద్య సేవలతో పాటు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సదుపాయాలు, మౌళిక వసతులుమెరుగవుతాయని ,దీంతో ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందుతాయని తెలిపారు.జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్ కు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సమన్వయంతో పనిచేసిన వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్,డిపిఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ డాక్టర్ సంఘమిత్ర,డాక్టర్ చందన, పిహెచ్ ఎన్ శోభ,సూపర్వైజర్ పుష్ప కుమారి,ఆరోగ్య కార్యకర్త ఫాతిమా,ఫార్మసిస్ట్ స్వర్ణలత, వెంకట్ రెడ్డి,హరి,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించుకుందాం







**పూల రవీందర్ కు బీసీ సంఘాల మద్దతు**

**బీసీలు చైతన్యవంతులు కావాలి**

**మన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం**

**అగ్రవర్ణాల ఆదిపత్యానికి అడ్డుకట్ట వేయాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను గెలిపించాలి**

**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్ ను అధిక మెజారిటీతో గెలిపించి బీసీల సత్తా ఏంటో చాటుదామని మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పూటం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడలో మున్నూరు కాపు సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులతో కలిసి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బీసీలను గెలిపించి బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడాలని అగ్రవర్ణ కులాల ఆధిపత్యాన్ని అణచివేయాలన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో చైతన్యవంతులై రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలన్నారు. పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్, బత్తుల సిద్దేశ్వర పటేల్ జాతీయ హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, పాలేటి రామారావు, కస్తూరి రాములు, వీరయ్య, జగన్మోహన్రావు, రామకృష్ణ, ఆవుల వెంకటేశ్వరరావు, తుపాకుల భాస్కర్,తోట రంగారావు, రామిశెట్టి రామకృష్ణ, చంద్రమౌళి, కుందూరు వీరభద్రం, తాటికొండ సురేష్,పసుపులేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం







**కాంగ్రెస్ పార్టీకి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాదిగలు రుణపడి ఉంటారు**

**తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చారిత్రాత్మకం**

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ గత 30 సంవత్సరాలుగా అరుపెరగని పోరాటం చేస్తున్న మాదిగలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతిలో వెలుగులు నింపిందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ తెలిపారు. వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా మంత్రి, కమిషన్ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా సామాజిక స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు అన్ని కులాలకు అందించాలని ఆలోచించి మాదిగ మాదిగ ఉప కులాలకు మేలు జరిగేలా ప్రభుత్వం వర్గీకరణ చేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏర్పుల శ్రావణ్, నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, సోమ పంగు శ్రీను, చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ హాక్ కమిటీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం

**ఈనెల 16న ఎన్నుకున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు**



**కుదర టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఈనెల 16న కబడ్డీ అసోసియేషన్ అడ హాక్ కమిటీకి సంబంధం లేకుండా ఎన్నుకున్న సూర్యపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ను రద్దుచేస్తూ జిల్లా అడ హాక్ కమిటీ చైర్మన్ భూలోక రావు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు ఎస్ కే బాగ్దాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్రీడాకారులు కాని వారిని కబడ్డీ తో సంబంధం లేని వ్యక్తులను జిల్లా మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఈనెల 16న ఎన్నుకున్న కమిటీలు అన్ని రద్దు చేసినట్లు తెలుపుడంతోపాటు సూర్యాపేట జిల్లాలో అన్ని కబడ్డీ కార్యకలాపాల నిర్వహణ కోసం అడ హాక్ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. నిజమైన జిల్లా క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి కమిటీలు రద్దు చేసిన భూలోకరావుకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలందరికీ కబడ్డీ క్రీడాకారులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ గౌరవాన్ని భంగపరిచేలా ప్రవర్తించి అసోసియేషన్ నియమావళిని ఉల్లంఘించిన వ్యక్తులను శిక్షించి అసోసియేషన్ నుంచి బహిష్కరించాలని సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్నగర్,కోదాడ కబడ్డీ క్రీడాకారులు కోరారు.

## అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**కోదాడ,ఫిబ్రవరి 19:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.బుధవారం కోదాడ తిరుమల హాస్పిటల్ లో షేక్ పర్వీన్ కోమరబండ గ్రామం వారికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ కొమరబండ కు చెందిన వినోద్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. వినోద్ ఇప్పటివరకు ఎంబీఏం ట్రస్టు ద్వారా 05 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మ పరిరక్షణకు చత్రపతి శివాజీ మార్గం అనుసరణీయం...!





**- ఘనంగా శివాజీ జయంతి వేడుకలు, భారీ శోభాయాత్ర**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** మరాఠా యోధుడు, హైందవ ధర్మ పరిరక్షణ కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని హిందూ వాహిని రాష్ట్ర నాయకులు జి. శ్రీధర్ అన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సాగర్ రోడ్ లోని హిందూ వాహిని దిమ్మె వద్ద శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ ముష్కరుల బారిన పడకుండా హిందూ సామ్రాజ్యాన్ని ఏ విధంగా కాపాడాడు, తన సైనికులకు ఎటువంటి శిక్షణ ఇచ్చి పెద్ద పెద్ద గెరిల్లా యుద్ధాలు నడిపాడు, హిందూ సమాజాన్ని ఎలా సంఘటితం చేయాలి అనేవి శివాజీ చరిత్ర తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం శివాజీ భారీ చిత్రపటంతో పట్టణ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీకి బిజెపి నాయకులు కూడా హాజరు కావడంతో శివాజీ వారసులం అంటూ,దేశభక్తిని చాటే నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ, నగర హిందూ వాహిని నాయకులు మధు, శివ, జగన్,అజయ్,నాగరాజు బిజెపి నాయకులు బంటు సైదులు, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి కి కనీస మద్దతు ధర 25 వేలు ప్రకటించాలి...!



**మిర్చి రైతులకు అన్యాయం చేస్తూన్న ప్రభుత్వాలు....!!**

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**దామరచర్ల, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** మిర్చి రైతుకు అన్యాయం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, తమ వైఖరి మార్చుకొని మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25 వేలు ప్రకటించాలన్నారు. రైతుసంఘం జాతీయ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి. బుధవారం దామరచర్ల మండలం లో కల్లేపల్లి, గాంధీనగర్ గ్రామం లో మిర్చి కల్లాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.రాష్ట్రంలో మిర్చికి ధర దారుణంగా పడిపోతున్నదని, క్వింటాల్‌కు గత సంవత్సరం రూ25,000 ఉండగా, ప్రస్తుతం రూ.12,000లకు తగ్గించి ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నాయన్నారు . ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని,ఉమ్మడి నల్లగొండ జిల్లాలోమిర్చిమార్కెట్ ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్ధతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారని అమలకు మాత్రం నోచుకోవటం లేదన్నారు. ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగి,మరోవైపు దిగుబడులు బాగా తగ్గాయని, ఎకరాకు పెట్టుబడి రూ.1.5లక్షల నుంచి రూ.2 లక్షల వరకు పెట్టారని ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని దుస్థితి ఉందన్నారు.రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25 వేలు ధర ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,వ్యవసాయ మార్కెట్లలో ప్రభుత్వ నియంత్రణ పెరగాలన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో మిరపకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్‌ఫెడ్ ద్వారా రూ.25 వేలకు క్వింటాల్ కొనుగోలు చేసినప్పటికీ ఎలాంటి నష్టం రాదని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, వినోద్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర నాయక్, దయానంద్, రైతులు దీరావత్ మాలు నాయక్, దీరావత్ సైదా, సక్కు, మంగ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే విజేతలను సన్మానం



**మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి**

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి) :** అడ్డగూడూరు మండలం చౌళ్ళరామారం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థినులు టి .సంకీర్తన, యు . శ్రీవల్లి, టి. శైలజలు భువనగిరిలో స్టాండర్డ్ శిటొర్యు ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు, అట్టి విద్యార్థుల కు పాఠశాల ఆవరణలో శాలువలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ కొమ్మిడి శకుంతల ప్రభాకర్ రెడ్డి ,అయన తో పాటు ఎంపీపీ దర్శనాల అంజయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాజీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లాలోని దురాజ్పల్లి గ్రామంలో జరుగుతున్న యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర కు తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెళుతున్న సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం బైపాస్ వద్ద స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, స ట్టుసత్తయ్య, సిలువేరు గిరి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 19,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణం ఏరియా హాస్పిటల్ లో స్థానిక తహసిల్దార్ హరిబాబు రెండవ కూతురు స్నికిత పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇన్ పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. రెండు యూనిట్ల రక్తాన్ని రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ, దామరచర్ల, మాడుగుల పల్లి తహసిల్దార్ లు హరిబాబు, జవహర్ లాల్,సురేష్ కుమార్ ఎంఈఓ బాలాజీ నాయక్,ఆర్ ఐ లు రామకృష్ణ సత్యనారాయణ,సతీష్,లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షుడు యనగండ్ల లింగయ్య,ట్రెజరర్ బి యం నాయుడు,పరమేష్,ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి, సింగు రాంబాబు,గట్టు వెంకటేశ్వర్లు, సామ శ్రీనివాస్,ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్,డాక్టర్ల, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వధర్మ పరిరక్షణకు శివాజీ స్ఫూర్తితో పని చేయాలి



**ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది**

**శివాజీ ఉత్సవ సమితి నాంపల్లి**

నాంపల్లి,ఫిబ్రవరి,19(ప్రజా జ్యోతి):స్వధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో పని చేయాలని శివాజీ ఉత్సవ సంత సభ్యులు పానగంటి మహేష్ గౌడ్ అన్నారు.శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. ఆచార వ్యవహారాలను కాపాడుకుంటే ప్రకృతిని కాపాడటమే అని పేర్కొన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లను గౌరవించడమే కాకుండానే ఆచరించాలని పేర్కొన్నారు. ధర్మాన్ని రక్షించాలి అంటే ముందుగా దాన్ని ఆచరించాలని స్పష్టం చేశారు. అందుకు హైందవి స్వరాజ్య స్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యులు బిరుదోజు భరత్ కుమార్, మోర సాయి, కస్తూరి మహేష్, పానగంటి శంకర్ గౌడ్, కామిశెట్టి శివ , పాల హరీష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వడ్లకొండ రమేష్, కామిశెట్టి యాదయ్య, (చత్రపతి) బిజెపి సీనియర్ నాయకులు చిరుమామిళ్ల గిరిబాబు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మట్టిపల్లి శ్రీశైలం, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీకాంత్,పాలగోని శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి





**ధర్పల్లి (ప్రజా జ్యోతి) 19 ఫిబ్రవరి:** మండల కేంద్రంలో బుధవారం రోజు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జిర్రా మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ ధర్మం కోసం పోరాడిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ భావి తరాలకు ఆదర్శనీయుడని అన్నారు కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ పార్టీలకు చెందిన నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు

## నీలాలో ఘనంగా శివాజీ చత్రపతి జయంతి వేడుకలు.



**రెంజల్, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని నీలా గ్రామంలో బుధవారం రోజున చత్రపతి శివాజీ కాలనీ యువకుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యోగేష్ మాట్లాడుతూ ఈ తరం యువకులు మరాట యోధులు చత్రపతి శివాజీ మహారాజ్ ని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమం లో అనిల్, సందీప్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మహాకుంభమేళాలో డాక్టర్ సిద్ధిరాములు పవిత్ర స్నానం






**రాజంపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** ప్రయాగ్రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో బుధవారం రాజంపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ సిద్ధిరాములు కుటుంబ సమేతంగా పవిత్ర స్నానం చేసి, భక్తి పరవశంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రివేణీ సంగమం వద్ద బోటులో చేరుకొని గంగా మాతకు హారతులు ఇచ్చిన అనంతరం, మహా కుంభంలో స్నానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహాకుంభమేళాలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశం. ఇలాంటి భక్తిమయమైన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.

## ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివాజీ మహారాజ్ చిత్రపటంతో శోభాయాత్ర,ర్యాలీ నిర్వహించారు. ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని వారు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.యువకులు, పెద్దలు,మహిళలు జై భవాని,జై శివాజీ మహారాజ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో గ్రామా యువకులు సత్యం,బలరాం రెడ్డి, బాబు, రవీందర్, రాజా గౌడ్ ,శ్రీ రామ్ గౌడ్, మల్లేష్,మోహన్,మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల చాపక్రింద నీరులు









### ఎక్సైజ్ శాఖాధికారుల ఉదాసీనతపై ప్రజల్లో ఆగ్రహం

**రాజంపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల పరిధిలోని బసవన్నపల్లి, అర్గొండ, కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం లంబాడి తండాలు, ఇతర గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా ఉధృతంగా కొనసాగుతోంది. వీధికో గల్లీకో కిరాణా దుకాణాల కవర్‌లో మద్యం విక్రయాలు జరుగుతుండడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సీఎం హామీ మాటలకే పరిమితం:** బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినా, పల్లెల్లో పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. వైన్ షాప్ నిర్వాహకులు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తూ, బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. బెల్ట్ షాపుల ప్రభావం: యువత మత్తుకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. కిరాణా దుకాణాల పేరుతో బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి.

**ప్రజల గళం:** ఏమీ చెప్పినా ఫలితం లేదు. ఎక్సైజ్ అధికారులకు మామూళ్లు అందుతున్నాయి కాబట్టి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు," అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపు నిర్వాహకులు సైతం నిర్భయంగా, మీ పత్రికలో రాసినా ఫలితం లేదు, అధికారులు మాకే వశం, అంటూ సవాళ్లు విసురుతున్నారు.

**ప్రజల డిమాండ్:** ఎక్సైజ్ శాఖ వెంటనే నిద్రలేచి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో మద్యం అక్రమ దందాను కట్టడి చేయాలి. ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలి. రాజంపేట వాసులు, బెల్ట్ షాపుల వల్ల మత్తులో మునిగిపోతున్న గ్రామాల భవిష్యత్తు రక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు దిశా నిర్దేశం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## సబ్ కలెక్టర్ కిరణ్మయి బీర్కూరు లో ఆకస్మిక తనిఖీలు.






**బీర్కూర్ (ప్రజా జ్యోతి)ఆర్ సి, ఫిబ్రవరి 19 :** సబ్ కలెక్టర్ కిరణ్మై బిర్కూర్ మండలం లోని తిమ్మా పూర్ గ్రామంలో గల తెలంగాణ తిరుపతి దేవస్థానం దర్శించుకొనీ ఈ క్రింది కార్య క్రమంలో పాల్గొన్నారు అనంతరం బిర్కూరు గ్రామ పంచాయతీ అవెన్యూ ప్లాంటేషన్ ను సందర్శించి ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీళ్ళు పోయడాన్ని పరిశీలించడం పరిశీలించారు అంగన్వాడీ కేంద్రము ను సందర్శించి కేజీబీవీ పిల్లలతో కలిసి భోజనం చేశారు. PHC కేంద్రమును సందర్శించి రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. KGBV స్కూల్ ను సందర్శించి పిల్లలతో మాట్లాడి పలు సూచనలు చేయడం జరిగింది. విద్యుత్ సబ్ స్టేషన్ ను సందర్శించి వేసవి కాలములో కరెంట్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించడం సూచించారు. వేసవి కాలములో నీటి సరఫరా అంతరాయం కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సంబంధిత అధికారుల ను అడిగి తెలుసుకొని పలు సూచనలచేయడం చేశారు.అదే విధంగా మండల స్పెషల్ ఆఫీసర్, MPDO, MRO,MPO,MPSO,AE RWS మండల అధికారులతో మాట్లాడి పలు విశాలపై చర్చించారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత




K. MADAN MOHAN RAO
MLA
Yellareddy AC - 15,
Kamareddy District,
Telangana

To
Sri A.Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Government of Telangana,
Hyderabad.

Lr No.149/LOC/015-Yellareddy, Dated: 18.02.2025

Respected Sir,

Sub:- Yellareddy Assembly Constituency – Kamareddy District – CMRF – Release of Financial Assistance (LOC) under Chief Minister Relief Fund – Requested –

Regarding.

With kind regards,

Yours Sincerely,

K. Madan Mohan Rao
MLA Yellareddy Assembly.

Enclosures: - Estimation copy and Investigation report


**ఎల్లారెడ్డి ఫిబ్రవరి -19( ప్రజా జ్యోతి ) :** ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన ఆకుల వెంకటి అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన రూ.5 లక్షల ఎల్వోసీని బాధితుని కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కళ్యాణి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడ సంజీవులు తదితరులు ఉన్నారు.

## బీబీపేట చెరువును పరిశీలించిన ఇరిగేషన్ డి ఈ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతి నిధి ( బిబిపేట్ ) ఫిబ్రవరి 19.** బిబిపేట పెద్ద చెరువు కాలువ లను బుధవారం ఇరిగేషన్ డి ఈ అర్చన పరిశీలించారు. బీబీపేట్ మండలం తుజల్పూర్ ఇలై తుమ్ ద్వారా పొలాలకు నీరు లేక ఎండిపోతుంటే తుజాల్పూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్, రామ్ చందర్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దగ్గరికి వెళ్లి మా ఊరి వరకు కాలువ నీరు రావడంలేదని చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారని తెలియజేయడం జరిగింది వేను వెంటనే ఇరిగేషన్ డి ఈ కి ఫోన్ ద్వారా తుజాల్పూర్ కాలువలను పరిశీలించమని చెప్పగా డి ఈ అర్చన బుధవారం తూజాల్పూర్ అలీ సప్ కోల్ కాల్వ, వాన కాలువలను పరిశీలించడం జరిగింది. వీరి వెంట మండల మాజీ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ ఆసిఫ్, సీనియర్ నాయకులు సయ్యద్ హుస్సేన్, కలకుంట్ల రాజు, తలారి కమలాకర్, దేవదాస్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలి






### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 19. :** బుధవారం కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్ లోని 33/11 కే.వి. ఉప కేంద్రము ను కలెక్టర్ సందర్శించారు. విద్యుత్ సరఫరా ఎక్కడి నుండి వస్తుంది, ఎంత మేరకు సరఫరా చేయబడుతుంది, ఒకవేళ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు ప్రత్యామ్నాయ చర్యలు ఎలా తీసుకుంటారు, ఎంత మంది సిబ్బంది విధుల్లో ఉంటారు అనే విషయాలను విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్.శ్రావణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. 132/33 కే.వి. సబ్ స్టేషన్ కామారెడ్డి నుండి సరఫరా అవుతుందని, రెండు 5 ఏం.బి.ఏ. ట్రాన్స్ఫార్మర్స్ నుండి 33/11 కేవి సబ్ స్టేషన్ లోకి కన్వర్ట్ చేయబడి పలు మార్గాల గుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. అంతకు ముందు ఏసి, డిసి కంట్రోల్ ప్యానల్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యుత్ పంపిణీ నుండి వస్తున్న విద్యుత్ పలు మార్గాల గుండా సరఫరా చేయబడుతున్న వివరాలను ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. ఈ స్టేషన్ లో రౌండ్ ద క్లాక్ సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడిఈ కిరణ్ చైతన్య, ఏఈ వెంకటేష్, డిఈ ఏంఆర్టి నాగరాజు, ప్రొటెక్షన్ ఏడిఈ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్టాలపై అవగాహన

### సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం







**రాజంపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) :** సఖి వన్ స్టాప్ సెంటర్ మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్తంగా మహిళలకు చట్టపరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జ్ మరియు డీఎల్ఎస్ఎ సెక్రటరీ నాగరాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్త్రీలు ఎదుర్కొంటున్న హింసల నుండి రక్షణ కల్పించేందుకు సఖి కేంద్రం ఐదు రకాల సేవలను అందిస్తుందని వివరించారు. ముఖ్యంగా, సైకో-సోషల్ కౌన్సిలింగ్ న్యాయ సేవలు పోలీస్ సహాయం వైద్య సహాయం అత్యవసర వసతి సదుపాయాలు అవసరమైతే మహిళలను ఐదు రోజులు షెల్టర్‌లో ఉంచి పూర్తి రక్షణ కల్పిస్తామని, ఎలాంటి సమస్య ఎదురైనా 181 టోల్-ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేస్తే వాహన సేవ ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందని తెలిపారు. స్త్రీలు, బాలల రక్షణకు కఠిన చట్టాలు పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం గర్భస్థ శిశువు లింగ నిర్ధారణకు ప్రయత్నం చేయడం, ఆడపిల్ల అని తెలిసి గర్భస్రావం చేయించుకోవడం నేరం అని ఆమె స్పష్టం చేశారు. అలాగే, బాల్య వివాహాల నివారణ చట్టం-1926 ప్రకారం, 18 ఏళ్లకు తగ్గ వయసులో అమ్మాయిల వివాహం జరిపితే అది నేరంగా పరిగణించబడుతుందని, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాల ప్రాముఖ్యతపై కూడా వివరించబడింది. బాలలపై లైంగిక వేధింపులు ఎదురైతే పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే, మహిళలు తమ పనివేడిలో లైంగిక వేధింపులకు గురైతే, జిల్లా స్థాయిలో ఉన్న లోకల్ కంప్లైంట్స్ కమిటీ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఉచిత న్యాయ సేవలు మహిళలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రైవేట్ లాయర్ల ద్వారా న్యాయ సహాయం పొందడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటే, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ నిర్వాహకురాలు భారతి, గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ ఫరీదా, మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీవో, రాజంపేట ఎస్సై పుష్ప రాజు, ఏపీఎం సాయన్న, జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ శిరీష, మెడికల్ డిపార్ట్మెంట్ సుభాషిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసుకున్న దేశి డీలర్లకు సర్టిఫికెట్ ప్రధానం

**-జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వినయ్ విన్సెంట్స్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19:** జాతీయ విస్తరణ యాజమాన్య సంస్థ మరియు మెదక్ వ్యవసాయ శాఖ ఆత్మ సౌజన్యంతో 48 వారాలపాటు ఎరువుల మరియు పురుగుమందుల డీలర్లకు విత్తన దశ నుండి పంట కోత వరకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అంశాలపై సాంకేతిక శిక్షణ కార్యక్రమం కౌడిపల్లి మండలం లో తునికి కృషి విజ్ఞాన కేంద్రం నందు గత సంవత్సరం పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నటువంటి 40 మంది డీలర్లకు సర్టిఫికెట్ల ను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వినయ్ విన్సెంట్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నాణ్యమైన పురుగు తెగులు మందులతోపాటుగా ఎరువులను అందజేయడంతోపాటుగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సరైన మోతాదులో వాడే విధంగా రైతులను వ్యవసాయ మరియు అనుబంధ అంశాలపై అవగాహన కల్పించాలని అదేవిధంగా నిరంతరం క్షేత్ర పర్యటనలు చేస్తూ చీడపీడల యొక్క ఉధృతిని గమనిస్తూ ప్రారంభ దశలోనే సరైన పురుగు మరియు తెగులు మందులను వాడినట్లయితే చీడపీడలు సమర్థవంతంగా అరికట్టబడి రైతుకు పెట్టుబడి ఖర్చులు తగ్గి వారి





ఆదాయం పెంపొందించే అవకాశం ఉందని అదేవిధంగా విత్తన మరియు పురుగుమందుల ఎరువుల చట్టం లోబడి మాత్రమే వ్యాపారం నిర్వహించాలని వ్యవసాయ శాఖ మరియు ఇతర అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు రికార్డులను సరైన విధంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం

కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సంభాజీ నాల్కర్ మాట్లాడుతూ ఎరువుల మరియు పురుగుమందుల డీలర్లు పురుగు మందులతో పాటుగా నేల సంరక్షణలో ఉపయోగపడేటువంటి జీవసంబంధ ఎరువులు మరియు పురుగు మందుల వాడకం పెంపొందించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి మాట్లాడుతూ సర్టిఫికెట్ పొందినటువంటి డీలర్లు అందరూ వ్యవసాయం పట్ల వ్యవసాయ చట్టాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని రైతులకు నాణ్యమైన పురుగుమందులను విత్తనాలను అందించాలని సూచించారు

రామాయంపేట ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ వ్యవసాయంలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక అంశాలను చేరవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు శ్రీ అమరేష్ కుమార్ మరియు నరేంద్ర కృషి విజ్ఞాన కేంద్రం కీటక శాస్త్రవేత్త రవికుమార్ మరియు వివిధ మండలాలకు చెందిన 40 మంది డీలర్లు పాల్గొన్నారు

## జహీరాబాద్ మునిసిపల్ వాటర్ సప్లయ్ నూతన కార్యవర్గం ఎన్నిక





**జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )**పట్టణం లోని ఏఐటీయూసీ కార్యాలయంలో బుదువారం రోజు జహీరాబాద్ మునిసిపల్ వాటర్ సప్లయి వర్కర్స్ సమావేశం ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆధ్వర్యం లో నిర్వ హించడం జరిగింది. తదనంతరం నూతన కార్యవర్గం ఎన్ను కోవడం జరిగింది. జహీరాబాద్ మునిసిపల్ వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్. అధ్యక్షులుగా కె.నర్సిములు అధ్యక్షులు గా ఎన్.రమేష్, ఉపాద్యాక్షలుగా ఎండీ. గౌసోద్దీన్ ప్రధాన కార్యదర్శిగా ఎం. నర్సిములు, సహాయ కార్యదర్శిలుగా, సురేష్, సుదర్శన్ ట్రేసరర్ గా జాన్ చరణ్ సలహాదారులుగా నరేష్ కుమార్ రవిలు ఎన్నికైనారు. మిగతావారు కమిటీ సుభ్యులుగా కొనసాగుతారు. కె. నర్సిములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సమస్యలు పరిష్కరము ఐనతవరకు పోరాడాలని ఆయన పిలుపును ఇచ్చారు. మునిసిపల్ వర్కర్స్ సమస్యల పై పోరాడాలని కార్మికుల సమస్యలను యూనియన్ దృష్టికి తీస్కురావలని ఎన్నికైన కార్య వర్గం నిబద్ధతతో కార్మికుల పట్ల శ్రద్ధతో పనులు చెయ్యాలని ఆయన అన్నారు. మీమీద నమ్మకంతో యూనియన్ బాధ్యతలు అప్పగించింది వాటిని నిర్వర్తించే బాధ్యత మిపైన ఉంది కభట్టి యూనియన్ ఆద్యేశాల మేరకు నడుచుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్య చక్రవాహం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం

### ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల కన్ను సైగలో ప్రైవేట్ అంబులెన్సులు

**జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి పార్కింగ్లో ఘటన చోటు చేసుకుంది వివరాలకు వెళితే పార్క్ చేసిన దివ్య చక్రవాహనం షార్ట్ సర్కుట్ తో నిప్పు తలగడంతో చుట్టుపక్కల వాళ్ళు చూసి అప్పుడే పక్కనున్న దివ్యచక్రం పక్కకు జరిపించి దివ్య చక్రవాహనాన్ని మంటలు ఆర్పారు. ఆ సంఘటనలో ఎలాంటి ప్రమాదలు జరగలేదని అక్కడున్న ప్రజలు తెలిపారు. ఆ దివ్య చక్ర వాహనాలు పార్కింగ్ లేక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు పార్కింగ్ చేయడానికి ఇబ్బందిగా మారుతుందని అక్కడున్న ప్రజలు విమర్శిస్తున్నారు.





అధికారుల కన్ను సెగలు ప్రైవేట్ అంబులెన్స్ దర్జాగా పార్కింగ్ పెట్టుకొని వ్యాపారం నడిపిస్తున్నారు ప్రైవేట్ అంబులెన్స్ పై ఎన్నో వార్తలు కూడా రాసిన కానీ అధికారులకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం ఎంతవరకు సమాజసం అని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలు మండిపడుతున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు రెఫర్ చేయడం వల్ల ఇష్టాను సారంగా ప్రైవేట్ అంబులెన్స్ దోచు కుంటున్నారని ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. వీటిని వెంటనే చర్యలు తీసుకోవాలని తగిన అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనికి వెంటనే ఉన్నత అధికారులు స్పందించి హాస్పిటల్ ఆవరణలో చర్య తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలి...

**బిసి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి నాలాచెరువు నరేందర్ గౌడ్**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19.:** మండల కేంద్రమైన వెల్దుర్తి లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బీసీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి నాలా చెరువు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల చేసిన బీసీ కులఘనన సర్వే తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మల్లు భట్టి విక్రమార్క మళ్లీ బీసీ కుల గణన సర్వేకు అవకాశం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, జనాభా దామాషా ప్రకారం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధిక అవకాశాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు, అదేవిధంగా రాబోయే చట్టసభల్లో కూడా రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..




**-సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్ని అనార్థాలు కూడా ఉన్నాయి..**

**-సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయండి..**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19. :** వెల్దుర్తి మండల కేంద్రంలో జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ ఉత్తర్వుల మేరకు, బుధవారం రోజు వెల్దుర్తి పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తా వద్ద సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణ, హెల్మెట్ ప్రాధాన్యత, సెల్ ఫోన్ వినియోగం, సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటిపి సంబంధించిన వివరాలను ఎవరితో పంచుకోరాదని, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, బహుమతులు గెలుచుకున్నారు అని వచ్చే మెసేజ్లు గాని, ఫోన్ కాల్స్ గాని ఎట్టి పరిస్థితుల్లో స్పందించరాదని, సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేయాలని పోలీస్ ఇబ్బంది తెలిపారు.

ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీటీంలకు సమాచారం అందించాలని, మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం షీ టీం ఏర్పాటు చేశామని, ఏదైనా ఆపదలో ఉంటే 100 నంబర్కు డయల్ చేయాలని సూచించారు.

## రైతు వేదికలో పండించిన వరి విత్తనాలను ప్రమాణాలపై అవగాహన సదస్సు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 19** రైతు వేదికలో పండించిన వరి విత్తనాల నాణ్యత ప్రమాణాల గురించి బుధవారం రోజున జిల్లా పౌరసరపాల అధికారి సురేష్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి విత్తనాల నాణ్యత ప్రమాణాలు గురించి తీసుకోవలసిన ప్రమాణాలు హర్వెస్టర్18&20RPm నీ నిర్వహించాలి బిటు గేర్ లో ఫ్లవర్ ఆన్ లో ఉండాలి పండించిన వరి కోసం నిర్వహించవలసిన నాణ్యత పరిమితి తేమ 17% శాతం ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ ఏఈవోలు సౌజన్య సాహితీ సృజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి**

**ఆర్డిఓ రాంరెడ్డి**



**జహీరాబాద్, ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి న్యూస్ )** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఝరాసంగం శ్రీ కేతకే సంగమేశ్వర స్వామి ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం కార్యనిర్వహణ అధికారి వి. శివ రుద్రయ్య స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఝరాసంగం లోని రాగోచి కళ్యాణమండపంలో జాతర ఏర్పాట్లపై మండల స్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతు మహాశివరాత్రి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు కృషి చేస్తారని ఆయన తెలిపారు. జాతరలో పరిశుభ్ర తను పాటించేందుకు పంచాయతీ శాఖ కృషి చేస్తుందని అందుకు సంబంధించిన వస్తువులను ఆలయం తరపున సమ కూరుస్తారని ఆయన వివరించారు. త్రాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు ఎప్పటి కప్పుడు ట్యాంకర్ల ద్వారా ఆలయానికి వచ్చే భక్తులకు అందిస్తారని, మండల పరిదిలోని వివిధ గ్రామాల నుంచి గ్రామ కార్యదర్శులతో పాటు అదనంగా 100 మంది సిబ్బందిని నియమిస్తూ పరిశుభ్ర తను పాటించేందుకు చర్యలు తీసు కుంటున్నామని ఆర్డీవో తెలిపారు. భవనాలు రహదారులు భవనాల అధికారులు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో తెలిపారు. ఆలయానికి వచ్చే ప్రత్యేక బస్సుల కొరకు ఎమ్మార్వో ఆఫీస్ నుంచి బస్సులు నిలిపే స్థలం వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని అట్టి రోడ్డును అధికారులు పర్యవేక్షించి సరిచేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ ఇంజనీర్ మల్లేశం మాట్లాడుతూ ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలన్నారు. జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జక్కుల హనుమంతు మాట్లాడుతూ జాతరలో ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా దర్శనానికి వెళ్లే భక్తుల క్యూ లైన్ ను పాటిస్తూ ఎప్పటికప్పుడు శాంతిభద్రతలను కాపాడుటకు తమ శాఖ కృషి చేస్తుందని ఆయన వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఫైర్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గ్రామంలో ఇది దీపాలను ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ తరపున అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ కార్య దర్శి తెలిపారు. జాతరకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే నాలుగు బస్సులను అధికంగా నడిపేందుకు కృషి చేస్తామని ఆర్టీసీ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎండోమెంట్ శాఖ కమిషనర్ శివరాజ్, ఆలయా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేబర్తి లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**మర్కూక్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి లో బుద వారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా, శివాజీ యూత్, బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర్, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, సీనియర్ నాయకుడు తిరుపతి,చంద్రం, తోట హరి బాబు, ప్రవీణ్, బాబు,నవీన్,అనిల్,రాంబాబు, బాను,బాబు, శివాజీ యూత్ సభ్యులు, బజరంగ్ దళ్ యూత్ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగం సత్తయ్య నియామకం



**మర్కూక్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి ):** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కాశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు సింగం సత్తయ్య బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియామకమయ్యారు, బుధవారం సింగం సత్తయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించిన బీజేపీ నాయకులకు, ఎంపీ రఘునందన్ రావు ఎంపీ ఈటెల రాజేందర్ కు, బీజేపీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు,బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని, మోడీ సారథ్యంలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జయ కేతనం ఎగుర వేస్తుందని అన్నారు.

## శివాజీ వేశధారణ చిన్నారులను సన్మానించిన రామకోటి సంస్థ

**వీరుడు, శూరుడు హిందువుల పాలిట దేవుడు శివాజే**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**రాయపోల్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి:** శివాజీ జయంతి సందర్భంగా గజ్వేల్ హైదవ సోదరుల ఆధ్వర్యంలో కాషాయ జెండాలతో జై శివాజీ జై భవాని నినాదాలతో భారీ ర్యాలీ తీశారు.ఈ ర్యాలీలో శివాజీ వేశధారణలో కొందరు చిన్నారులు వారి ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. వీరి ప్రతిభకు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ వీరుడు ,శూరుడు హిందువుల పాలిట దేవుడు అని అన్నారు. తిగుల్ గ్రామంలోని గాయత్రీ విద్యాలయంకు చెందిన శ్రీవర్ధన్ రెడ్డి, హర్షిత, వైష్ణవి, చరణ్, మనీష, కీర్తన, అన్విత, పృథ్వీరాజ్ విద్యార్థులు శివాజీ వేషంలో అద్భుతంగా రానించారన్నారు. అందుకే రామకోటి సంస్థ ద్వారా వారిని సన్మానించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, నాయిని సందీప్, గంగిశెట్టి రవేందర్, కాశబోయిన సందీప్, గోలి సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.



**-భరతమాత ముద్దుబిడ్డ హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ..**

**-నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి..**

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 19.:** శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా వెల్దుర్తి పట్టణంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భరతమాత ముద్దుబిడ్డ మొగల్ సామ్రాజ్యంపై పోరాడిన మరాఠా యోధుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్థానిక యువకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శ్రీ చత్రపతి శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చందు నేత, శేఖర్ గౌడ్, పోచయ్య, మహేందర్ గౌడ్, నవీన్, శ్రావణ్ గణేష్ రమేష్ పవన్ ఇతర యువకులు పాల్గొన్నారు.

# శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహదేవపురం,శ్రీరామ్ నగర్,కొంపల్లిలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఛత్రపతి మహారాజ్ వీరత్వానికి ప్రతీక అన్నారు.. అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అన్నారు.. ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ మహారాజ్ అన్నారు..యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,శివకుమార్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,జిమ్మి దేవేందర్, సాయిప్రసాద్,గుమస్త,మధుసూదన్ గంగారాం,శ్రీనివాస్



రావు,దిలీప్,ప్రవీణ్, అశోక్,పులి రాజు,మురళి క్రిష్ణ,భాస్కర్, కృష్ణ యాదవ్, నరేష్ గౌడ్, సుజిత్ రెడ్డి, అఖిల్, సంతోష్ యాదవ



్,నరేందర్,విష్ణు కాంత్, శివ,మాసన్న,పూర్ణ చందర్ గౌడ్, సుమంత్, అశోక్,కాలనీవాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ర్. టి. ఎ ) మెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ర్. టి. ఎ ) మెంబర్ గా , తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం భీమిడి జైపాల్ రెడ్డి హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పదవి రావడానికి భీమిడి జైపాల్ రెడ్డి సహకరించిన హన్మంతన్నకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు భీమిడి సంజీవ రెడ్డి (కొండల్ రెడ్డి), గుడిసెనీ హరికృష్ణ, తూంకుంట జగదీశ్ గౌడ్, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాఫర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శేశాంత్(బన్నీ), యూత్ నాయకులు భీమిడి బాల్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రదీప్, వెంకటేశ్, భాను చందర్, భరత్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి

**కేశంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందిన గడ్డల రాజయ్య గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయాన్ని మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డికి తెలుపగా ఆయన వెంటనే స్పందించి 5000 రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు లే మామిడి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మమ్మ లక్ష్మయ్య రాజయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో అల్వాల ప్రకాష్ గౌడ్ టి బాలాజీ కావాలి వెంకటేష్ లు పాల్గొన్నారు

## ఏబీవీపీ-పరిగి శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



**పరిగి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**ఏబీవీపీ-పరిగి శాఖ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరణ అనంతరం శివాజీ మహారాజ్ చిత్రానికి పూలమాలతో నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19వ తేదీన మహారాష్ట్ర పూణె జిల్లాలో ఉన్న జనార్లోని శివనీర్ కోటలో జిజియా బాయ్, షహాజీ దంపతులకు శివాజీ జన్మించారాని, మొఘల్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తు.. 1680 ఏప్రిల్ 3న మహాకాళిలో ఐక్యమైపోయారాని అన్నారు. స్వరజ్యంకోసం చిన్న వయసులోనే కత్తిని పట్టి, భీకర యుద్ధాలు చేసిన శివాజీ మహారాజ్ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎప్పుడైన కష్టాలు వచ్చిన వాటిని చూసి భయపడకుండా ధైర్యంతో పోరాడాలని అన్నారు. అణువణువున ధైర్యం, పరాయిల గడపలో ఉన్న మొక్కవోనీ ధైర్యం, అపర రాజకీయ దురంధరుడు, ధీశాలీ..ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశీస్సులు మీకు ఉండాలని ఆయన మార్గంలో మనం అంతా నడిచే విధంగా మనలో మంచి సంకల్పం ఆయన కల్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ కార్యకర్త శ్రీశైలం, సాయి గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్, ఎస్ఎఫ్డి భీమ్ రెడ్డీ, సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర, మహేష్, నందు, నవీన్, ప్రేమ్, సాయి, హరి విద్యార్థులు తుదితులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

**కేశంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** కేశంపేట మండల కేంద్రంలో శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం బ్రహ్మోత్సవాల నిర్వాహకులు భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలుమంగ పద్మావతి దేవి ల ఉత్సవ విగ్రహాలను పల్లకిపై ఉంచి భజన కీర్తనలతో భజనలు చేస్తూ బ్యాండ్ మేళా వాయిద్యాల నడుమ గ్రామంలో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు పల్లకి సేవను ఆంజనేయస్వామి దేవాలయం వరకు కొనసాగించి అక్కడి నుండి తిరిగి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా భజన కీర్తనలతో భక్తి పాటలు ఆలాపిస్తూ చేసిన భజనలు చూపరులను ఆకట్టుకున్నాయి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను దేవాలయంలోకి తీసుకువెళ్లి అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలు



భక్తులు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కడియాల అంజయ్య జూలపల్లి అంజయ్య పోలేమోని సతీష్ జూలపల్లి వెంకటయ్య జూలపల్లి చిన్న వెంకటయ్య వీరముని రమేష్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఘనంగా నిర్వహించిన వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ శోభయాత్రను జెండా ఊపి ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. బుధవారం మియపూర్ డివిజన్ పరిధిలోని శివాలయం నుండి తారణగర్ శ్రీ తుల్జా భవాని ఆలయం వరకు రచమల్ల నాగేశ్వర్ గౌడ్,మల్లేష్ మరియు యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహరాజ్ భారతీయుల సంరక్షణకి అనేక యుద్ధాలు చేసిన మహావీరుడని,బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ మహరాజ్ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు



చేశారు.నేటి యువత ఛత్రపతి శివాజీ మహరాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ వేరేందర్ గౌడ్,నియోజకవర్గ నాయకులు మన్నెపల్లి సాంబశివరావు, రామచందర్ గౌడ్,రవి కుమార్,రాంబాబు,నవీన్, లక్ష్మీ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ విభాగంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” లో సత్తాచాటిన చిన్నారి తేజశ్రీ , ఖుషీ శర్మలను అభినందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ) :** జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ విభాగం నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన బ్రిలియంట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ స్టూడెంట్ “చిన్నారి తేజశ్రీ % ఖుషీ శర్మ” లు ఇటీవల బిర్లా ప్లానిటోరియం నందు కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో “ఇంటర్నేషనల్ రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ 2025” అవార్డు గ్రహీత చిన్నారి తేజశ్రీ, ఖుషీ శర్మలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చిన్నారి తేజశ్రీ ని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఉత్తమ ప్రతిభతో మరిన్ని అవార్డులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరును తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, కుత్బుల్లాపూర్ కేబుల్ టీవీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ప్రెసిడెంట్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మెంబర్, సి2 తెలంగాణ జర్నలిస్ట్ దుర్గారావు, టి యుడబ్ల్యూజే, ఐజేయు ప్రెస్ క్లబ్ మెంబర్, విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అలీయా బేగంకు న్యాయంచేయాలని,కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉండాలని కలెక్టర్ గారిని కలసిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అసద్ ఖాన్ గారు.



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి క్రాంతి గారితో సమావేశమయ్యారు.జిల్లాలోని మునిపల్లి మండలములోని అనంతరం గ్రామంలో 10వ తరగతి చదువుతున్న బాలికను దారుణంగా బండ రాళ్ళతో కొట్టి చంపిన సంఘటన గురించి చర్చించి, బాలికను హత్య కేసులో ఎంతటి వారైనా ఎవరిని ఉపేక్షించకుండ న్యాయంలో జాప్యం లేకుండా ఈ ఘోరమైన నేరంలో పాల్గొన్న వ్యక్తులందరిపై తక్షణ చర్య తీసుకోవాల్సిన అవసరం గురించి వివరించడం జరిగింది.ఈ సంఘటనతో మేము చాలా తీవ్ర ఆందోళనలకు గురయ్యాము. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వాము పరంగా ఆర్దికంగా,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పిస్తూ అన్ని రకాలుగా ఆదుకోవాలని,



శిక్షర్హులను న్యాయం పరంగా విచారణ జరిపి నిష్పక్షపాతంగా నిందితులందరి అరెస్టులను వేగవంతం చేయాలని,మేము జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగింది.కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి,IAS గారు ప్రతిస్పందిస్తూ ఈ విషయాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో చర్చిస్తానని, బాధ్యులందరిపై సత్వర మరియు తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ అసద్ ఖాన్ ఖాద్రీ (వైస్ ప్రెసిడెంట్, అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్, IHRC తెలంగాణ రాష్ట్ర అధ్యాయం) మేరాజ్ ఖాన్ హష్మీ షత్తారీ ఖాద్రీ (కన్వీనర్, మర్కజ్ అహ్లే బైత్ అథార్ కమిటీ) తదితరులు.

## ఘనంగా “మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్” 359వ జయంతి వేడుకలు...



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):** 132 – జీడిమెట్ల డివిజన్ హెచ్ఐఎల్ ఏరోనాటికల్ కాలనీ శివాజీ సర్కిల్ వద్ద “మరాఠా యోధుడు చత్రపతి శివాజీ” 359వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గెరిల్లా సైన్యంతో శత్రువుల ఊహలకు అందని విధంగా యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించి మొగల్ పాలకులను ఓడించి, ప్రత్యర్ధులే శివాజీ మహారాజును ఛత్రపతిగా కీర్తిం.చేలామరాట్వాడా.సామ్రాజ్యాన్ని విస్తరించి, నమ్ముకున్న వారికి వెన్నుగా నిలిచిన గొప్ప చక్రవర్తి శివాజీ మహారాజ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, యేసు, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు శివాజీ మహారాజ్

-గ్రామానికి రెండు వైపులా ఇద్దరు మహనీయుల విగ్రహాలు

-ప్రజా ప్రభుత్వలో ప్రశాంతత కోరుకునే వ్యక్తిగా ముందుకు

-రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు

-తాండూర్లో ప్రశాంతతను కోరుకున్నందుకే తన వెంట వచ్చారు

-శివాజీ యువజన సంఘం ప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే

-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

-శివాజీ యువజన సంఘానికి 50వేలు ప్రకటించిన మురళి కృష్ణ గౌడ్

**తాండూర్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలోని చత్రపతి శివాజీ యువజన సంఘం ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములు ఎమ్మెల్యే మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ తన చిన్నతనంలోనే ఓ పట్టుదల గల వ్యక్తిగా ముందుకు వెళ్లాడని గుర్తు చేశారు. తల్లి చెప్పిన మాటకు జవదాటకుండా ఓ ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళ్లిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. నేటి యువత చత్రపతి శివాజీ మహారాజును ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. నియోజక వ్యాప్తంగా అన్ని



గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని చెప్పారు. రాజకీయంగా గాని వ్యక్తిగతంగా కూడ తాను ఎలాంటి విభేదాలకు చోటివ్వనని కరకండిగా చెప్పారు. తాండూర్లోని యువత ప్రశాంతతను కోరుకోవడం తోనే తనకు తక్కువ కాలంలోనే తాండూర్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. గ్రామానికి చెందిన యువకులు శివాజీ యువజన సంఘాన్ని ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వెళ్లాలి అన్నారు. ఆ మహనీయుల ఆశ సాధన కోసం కలిసికట్టుగా ఉండాలన్నారు. గ్రామానికి వచ్చే ద్వారం వద్ద రెండు వైపులా ఓ మహనీయుల విగ్రహాలు అందరిని కనువిందు చేస్తాయన్నారు. ఓవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము, మరోవైపు బీద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరుగాంచిన చత్రపతి




శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయడం ఓ అరుదైన సంఘటన అన్నారు. అనంతరం వికారాబాద్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘాన్ని అభినందిస్తూ వారికి కావలసిన ఆర్థిక సహాయంగా రూ 50వేల రూపాయలు ఇస్తానని ప్రకటించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నాయకుడు ఆర్ సి గౌడ్( చంద్రశేఖర్ గౌడ్) శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ఒక లక్ష 11 రూపాయల విరాళం అందజేసినట్లు ఆ సంఘం ప్రతినిధులు చెప్పారు. అదేవిధంగా కార్యక్రమానికి వచ్చిన అతిథులను యువజన సంఘం ద్వారా శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, గని కార్మిక సంఘం పిఐసి చైర్మన్ పండరి, మాజీ ఎంపీటీసీలు రఘునందన్ రెడ్డి,రవి సిందే, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,ఆర్సీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రంపల్లి రాందాస్, శంషుద్దీన్, మల్లేశం, బి నర్సింలు, మహేష్, జగదీష్,రఘు గౌడ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**చొప్పదండి ,ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని అన్నారు.మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడని, 27 ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభయంకరుడిగా పేరు గడిచారని పేర్కొన్నారు. హైందవజాతి రక్షనే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని అన్నారు. కార్యక్రమంలో వి.హి.ప నాయకులు చేపూరి సత్యనారాయణ, కటుకం మహేష్, యెన్నం మునిందర్, చెట్టిపెల్లి కిషన్, మంచికట్ల మల్లేష్, బత్తిని ప్రశాంత్, చిల్ల శ్రావణ్, ఓరుగంటి విష్ణువర్ధన్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, అనుమాండ్ల కోటేష్, గంగు సంపత్, అడెపు సురేష్, దుంపేటి కొండయ్య, జాగిరి రాజేందర్, ఎలిగేటి సుమన్ ఉన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



**చొప్పదండి, ఫిబ్రవరి 19 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చత్రపతి శివాజీ జన్మ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ శివాజీ భారతదేశ యోధులలో గొప్ప వారని, మొగలు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని అన్నారు. శివాజీ ధైర్య సాహసాలు, వ్యూహాత్మక ప్రతిభ, స్త్రీల పట్ల గౌరవం కీర్తించదగినవని చెప్పారు. భారతదేశ చరిత్రలో చత్రపతి పేరు చిరస్థాయిగా నిలపారని, భారత నావికాదళ పితామహుడని కూడా పిలుస్తారని అన్నారు. శివాజీ మహారాజ్ ధైర్య సాహసాలు మీరు కూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ,పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి, చందన ,కీర్తి ,ప్రియ అక్షయ ,సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు




**చొప్పదండి, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ లోని సైన్స్ మ్యూజియంను చొప్పదండి మండలం ఆర్నకొండ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థులు బుధవారం సందర్శించారు. కొంతకాలంగా మూత పడినటువంటి కరీంనగర్ సైన్స్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ పమేలసత్పతి ప్రత్యేక చొరవతో అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులు ఆసక్తితో వైజ్ఞానిక కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రదర్శనలను తిలకించారు. కగోళశాస్త్రంలోని ప్లానిటోరియం విద్యార్థులను ఎంతో ఆకర్షించింది. పాఠశాల విద్యార్థుల వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ శ్రీనివాస్ దీక్షిత్, ఉపాధ్యాయులు రాజమౌళి, హరిత, శ్రీకాంత్, ఉమారాణి ఉన్నారు.

## రామగుండంలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని చేయాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కు బిజెపి వినతి



**గోదావరిఖని , ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ లో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు బుధవారం పార్టీ నాయకులు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక కలెక్టర్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హిందువుల్లో ఐక్యత తీసుకువచ్చిన గొప్ప దేశ భక్తులు,యోధులు శివాజీ మహారాజ్ అన్నారు.ఆయన జీవితాన్ని దేశం కోసం త్యాగం కోసం చేసిన గొప్ప వీరులు అను కొనియాడారు.వినతి పత్రం అందజేసిన వారిలో బిజేపి నాయకులు సోమారపు లావణ్య అరుణ్,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజి,పెద్దపల్లి రవీందర్,సాగి కిషన్ రావ్,అశోక్,నవీన్,స్వామి స్వరూప,సునీల్,శ్రవణ్,శివ పాల్గొన్నారు.

# అక్రమ దందాలకు నిలయంగా రామగుండం

### ఎమ్మెల్యే కనుసన్నల్లోనే తతంగం

### ఢిల్లీ దాకా ముడుపులు

### కాంగ్రెస్ తో బండి కుమ్మక్కు

### నాయకులు కౌశిక హరి





**గోదావరిఖని , ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతం అక్రమ దందాలకు నిలయంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశికహరి అన్నారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కొంతకాలంగా ఇసుక,మట్టి,బూడిద రవాణా లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆక్షేపించారు.అధికార పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కను సన్నలలోనే దందాలు నడుస్తున్నాయని కౌశిక హరి విమర్శించారు.దొంగ ఏడుపులు ఏడ్చి ఎన్నికల్లో గెలిచిన రాజ్ ఠాకూర్ తన వైఖరితో ఇప్పుడు ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.నో బిహారీ అనే నినాదంతో ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు స్థానికులను పక్కన పెట్టారన్నారు.తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు,దూర ప్రాంతాలకు యాష్ తో పాటు ఇసుకను తరలిస్తున్నాడని ఆరోపించారు.బూడిద రవాణా స్థానిక లారీల యజమానులకు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని,లారీ యాజమనులు జీవనోపాధి కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులలో స్థానిక కాంట్రాక్టర్లకు ,స్థానికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.గోదావ రిఖని పట్టణంలోని ప్రధాన వ్యాపార కేంద్రం లక్ష్మీ నగర్ లో అభివృద్ధి పేరుతో కూల్చివేతలు చేపట్టడం వల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతనే కూల్చివేయాలని సూచించారు.హైడ్రా మాదిరిగా వ్యాపారులను ఆర్థికంగా నష్టపరుస్తూ అభివృద్ధిని పక్కన పెడుతున్నారన్నారు. దీంతో చిన్నాచితక వ్యాపారులు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడ్డాయని హరి వాపోయారు.ఇప్పటికైనా ఈ ప్రాంతాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారో వివరించాలని డిమాండ్ చేశారు.కోట్ల రూపాయల అక్రమ దందా నడుస్తుంటే కేంద్రం నుంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.బండి వైఖరి చూస్తుంటే కాంగ్రెస్ తో కుమ్మకయ్యారని తెలుస్తుంద న్నారు.బూడిద నడుస్తుంటే ఎన్టిపిసి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని,అక్రమ దందాలో ఎన్టిపిసి అధికారులకు ముడుపులు ముడుతున్నాయా లేక ఎమ్మెల్యేకు భయపడుతున్నారా అని ప్రశ్నించారు.బూడిద రవాణా ఎన్టిపిసి యాజమాన్యమే చేపట్టాలని,పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కౌశిక హరి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే బూడిద ఇసుక రవాణా పారదర్శకంగా జరిగేలా చూడాలని,కాంట్రాక్టు కార్మికులకు జీవో నంబర్ 22 అమలు చేయాలని, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తాము పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తామని,ఆందోళనలు నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులుమాదాసు రామమూర్తి,రాంబాబు,హరిష్,స్వప్న,బక్కి కిషన్,వాసర్ల జోషప్,సర్కార్, రాహుల్,రంజిత్,సురేందర్, రాజు, జునిల్,శ్రీనివాస్,సంతోష్,కుమార్,నాగరాజు,రామన్న,కళ్యాణ్,రాజు ,సుమన్,స్వప్న పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీ

**గోదావరిఖని , ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను మహిళలు చేసుకోవాలని సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని తిలక్ నగర్ లో స్వశక్తి మహిళ మామిడి శ్రీవిద్య ఏర్పాటు చేసుకున్న ఎంబ్రాయిడరీ,మగ్గం వర్క్,కంప్యూటర్ డిజైన్ సెంటర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ మహిళలు వ్యాపారాల్లో రాణించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరా మహిళ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.స్వయం ఉపాధి లో భాగంగా మహిళలు సంఘాలుగా ఏర్పడి సమిష్టి కృషితో విజయాలను సాధించాలని సూచించారు.ఆర్థిక ఇబ్బందులతో వ్యాపారాలు చేయలేని మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు.మహిళా సంఘాలకు దశలవారీగా ఆర్థిక సహాయం అందించనున్నట్లు,వ్యాపారం నిర్వహణలో మెలకువలు పాటించి ఆదర్శంగా నిలవాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట టి ఎం సి మౌనిక, సి ఓ శమంతక మణి,ఆర్.పి.స్వర్ణలత పాల్గొన్నారు.




## జగిత్యాల పట్టణ మంచినీళ్ల బావి వద్ద గల శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగా శ్రావణి



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19 ప్రజల జ్యోతి** జగిత్యాల పట్టణ కేంద్రంలో 29 వార్డ్ వద్ద గల మంచినీళ్ల బావి ఏరియాలో ఉన్న శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. శివాజీ మహారాజ్ హిందుత్వానికి ఎనలేని సేవలను అందించారు. మనందరం శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కోక్కు గంగాధర్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి దశరథరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, గాదాసు రాజేందర్, మమత, లావణ్య,కవిత, మధురిమ, లక్ష్మి, కుక్కల శ్రీకాంత్ ,జంబుక శివ మరియు చత్రపతి శివాజీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఉందా !






**సుల్తానాబాద్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ప్లాస్టిక్ నిషేధం ఉందా లేదా ?గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్న కాలంలో ప్లాస్టిక్ నిషేధం కోసం పెద్ద యుద్ధమే చేశారు. మైక్రాన్లతో సంబంధం లేకుండా ఎటువంటి ప్లాస్టిక్ కవర్ కూడా పట్టణంలో కనిపించకుండా చేయడంలో ఆయన కృషి అమోఘమని చెప్పొచ్చు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా బేఖాతరు చేస్తూ తన పని తాను చేసుకుని పోయారు. దీనితో పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఒక కొలిక్కి వచ్చిందని అందరూ భావిస్తున్న తరుణంలో శ్రీనివాస్ రెడ్డి ట్రాన్స్ఫర్ కాగా. ఆయన తరువాత ఆ బాధ్యతలోకి వచ్చిన ఏ కమిషనర్ వచ్చిన ఎవరూ కూడా ప్లాస్టిక్ నిషేధంపై దృష్టిపెట్టలేదు. గతంలో ఉన్న ప్లాస్టిక్ నిషేధం సుల్తానాబాద్ పట్టణంలో అమలో ఉందా లేదా అనేది చాలామంది ప్రజలు చర్చించుకుంటున్నారు


**ప్లాస్టిక్ తో పరేషాన్ ...** సుల్తానాబాద్ లో మద్యం దుకాణాలలో చికెన్, మటన్ ,ఫిష్ మార్కెట్లలో, పండ్లు ,కూరగాయల బండ్ల కిరాణం ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ బిర్యాని సెంటర్లు వద్ద ఇక్కడ అక్కడ అని ఏమీలేదు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ గ్లాసులు కవర్లు బహిరంగ విచ్చలవిడిగా వాడకాలు జరుగుతున్నాయి. ప్లాస్టిక్ వస్తువులతో కాలుష్యం పెరుగుతున్న పరిస్థితి మనం చూస్తున్నాం. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అవసరం ఉన్నా, లేకున్నా ఏదో ఓ రూపంలో ప్లాస్టిక్ కవర్ ను ఇంటికి తీసుకువెళ్తున్న . ఒకసారి వాడి దాన్ని పడేస్తుండటంతో ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం రోజురోజుకు పెరుగుతున్నది. తేలికపాటి వ్యర్థాలు గాలికి కొట్టుకుపోతాయని భావిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు.. వాటిని కాలపెడుతున్నారు. దానితో కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగింది. టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి, చెరువులు, నదుల్లో ప్లాస్టిక్ వ్యర్థాల విపరీతంగా పేరుకుపోయి ఉన్నాయి ప్లాస్టిక్ వాడకాలను అదుపులో తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా పలువురు వేడుకుంటున్నారు


## ఖని లో వేద పండితులకు సన్మానం



**గోదావరిఖని , ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి) :** గోదావరిఖని జవహర్ నగర్ లోని జయ దుర్గ దేవి ఆలయంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో వేద పండితులను బుధవారం ఘనంగా సత్కరించారు.మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్నేహలత దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి హెూమ సహిత చండీ యాగాన్ని నిర్వహించారు.ఆరు రోజులుగా ప్రజలు క్షేమంగా ఉండటం తో పాటు లోక కళ్యాణార్థం యాగం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసిన వేద పండితులు రమణనంద భారతి స్వామితో పాటు మరో 30 మంది వేద పండితులకు శాలువా కప్పి సత్కరించారు.2025 సంవత్సర పంచాంగాలను రాంబట్ల శివశర్మ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యవర్గ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి,జాతీయ అన్నదాన కమిటీ సభ్యులు అబ్బ గంగాధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనగామ తిరుపతి,పరస రామస్వామి,వడ్డేపల్లి దినేష్,అబ్బా అరుణ,బంగారి రమ,శ్రీలత, మానస పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని ఆందోళన..





### పనులను అడ్డుకున్న బీసీ కాలనీవాసులు..

### డ్రైనేజీ నిర్మించకపోతే తమ ఇండ్లలోకి వరద నీరు వస్తుందని ఆవేదన..

**చిగురుమామిడి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి) :** డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని,దీంతో వర్షపు నీరు తమ ఇండ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కొండపూర్ గ్రామానికి చెందిన బీసీ కాలనీ ప్రజలు బుధవారం ప్రహరీ గోడ నిర్మాణం పనులను అడ్డుకున్నారు.వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని 10వ వార్డులో గల బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకుగాను ప్రభుత్వం 4లక్షల 20వేల రూపాయలను మంజూరు చేసింది.డ్రైనేజీ నిర్మాణం కోసం వదిలిపెట్టిన స్థలంలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, ప్రహరీ గోడ నిర్మిస్తే డ్రైనేజీ గుండా వెళ్లాల్సిన నీరు తమ ఇండ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని బీసీ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిసి రోడ్డుపైనే గుంతలు తీసి ప్రహరి గోడ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని,దాంతో తాము తీవ్రంగా నష్టపోతామని వారు తెలిపారు.తమకు న్యాయం చేయాలని పనులను అడ్డుకుంటే తమను అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దరిపెల్లి మహేందర్, పులవేణి ధర్మరాజు,దరిపల్లి బాలయ్య,పులవేణి గణేష్,బుర్ర గంగయ్య, మండల సంపత్,మండల లచ్చవ్వ,దరిపెల్లి కనుకయ్య, దరిపెల్లి పద్మ,దరిపెల్లి భాగ్యవ్వలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ ను వివరణ కోరగా పాఠశాల వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పురాణిపేట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు శివ కల్యాణం



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని పూరనిపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవం జరిపారు వార్షికోత్సవం లో భాగంగా ఆలయం లోని కళ్యాణ మండపం లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం ను జరిపినారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు అనంతరం విచేసినటువుంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా ఎంపీ ఆర్.ఆర్.ఆర్ జన్మదిన వేడుకలు.

### చరవాణిలో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా.

**సత్తుపల్లి ఫిబ్రవరి19 ప్రజా జ్యోతి. :** ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీ రామ సహాయం రఘురామరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని,మిఠాయిలు పంచుకొని రఘురామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా శాసనసభ్యురాలు తన చరవాణి నుండి ఆయనకు ఫోన్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం ఎంపీగా ఉన్న వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుని,జిల్లా అభివృద్ధికి ఇంకా ఉపయోగపడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివవేణు,గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట



ప్రసాద్,వినుకొండ కృష్ణ,డి ఎన్ చారి,ఆంగోతు రామారావు,గంద్ర విజయ సారధి రెడ్డి,తోట సుజలా రాణి,కమల్ పాషా,టోపీ శ్రీను, చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తనిఖీలు చేస్తుండగా పట్టుపడ్డ గంజాయి



ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఎన్ అంజలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం సాయంత్రం 6 గంటలకు సూపరింటెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ సికింద్రాబాద్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజీపేట ఆదేశానుసారముగా ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఖమ్మం. ఎన్ . అంజలి ఆధ్వర్యంలో, జే . సురేష్ ఎస్సై జి ఆర్ పి డోర్నకల్ ఖమ్మం జిఆర్పి సిబ్బంది ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ రెండు పై జనరల్ తనిఖీలు చేస్తుండగా ఫుట్ పాత్ బ్రిడ్జి దగ్గర ఒక వ్యక్తి అనుమానస్పదముగా కనిపించగా అతని పట్టుకొని విచారించగా తన పేరు షేక్ నసీరుద్దీన్ తండ్రి పేరు షేక్ రహీముద్దీన్ వయసు 31 సంవత్సరములు. కులం: ముస్లిం, వృత్తి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్ , స్వస్థలం కేతిబ్ మోహల్ల, సెలు తాలూకా పర్బనీ జిల్లా మహారాష్ట్ర స్టేట్ గా తెలిపినాడు. ఒరిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా,లో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ముంబైలో ఎక్కువ ధరకు అమ్ముకొని డబ్బులు ఎక్కువ సంపాదించుకుందామని గంజాయిని కొనుగోలు చేసి బరంపురం రైల్వే స్టేషన్ లో కోణార్క్ఎక్స్ప్రెస్ ఎక్కి ముంబైకి వెళ్ళుచుండగా అతని దగ్గర సరైన రైల్వే టికెట్ లేనందున రైల్వే టిటిఇ తనిఖీ చేస్తున్నందున ఖమ్మం రైల్వే స్టేషన్లో దిగి వేరే రైలుకు వెళ్దామని వేచి చూస్తుండగా ఖమ్మం రైల్వే పోలీస్ పట్టుకున్నారు రెండు పెద్ద సూట్ కేసులు అందులో 46 కేజీలు గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ సుమారు 18,58,000 ఉంటుంది. బుధవారం రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు పంపించారు.

## 34 జూనియర్ బాల బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఎంపిక




కబడ్డీ అసోసియేషన్
అధ్యక్షులు తుంబూర దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** 34వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు వెళ్లే బాలికల, బాలురు జట్టును ప్రకటించడమైనది జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు ఎస్ కే ఇమామ్ టెలిఫోన్ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ మరియు ఊటుకూర రంజిత్ మరియు ప్రసాద్ సుధాకర్ శివ ఆధ్వర్యంలో కబడ్డీ కిట్లను క్రీడాకారులకు అందించటం జరిగింది. బాలికలు. బి హనీ ఎస్.కె నాగ హసీనా టీ మేఘన శరణ్య ఐ కృష్ణవేణి ఎస్కే రిజ్వాన వై నికిత జి శైలజ బి భావన ఎస్ కే పర్వీన్ బి భాను ఎస్ ప్రవీణ. బాలురు జట్టు. మీ సాంబశివరావు బి శరత్ సిహెచ్ ఆనంద్ జి సోను ఏ నితిన్ యు వెంకటకృష్ణ బి మనోజ్ జి గణేష్ బిరాఘవ జి హరి ఎం శివప్రసాద్ పి వేణు డి అశోక్ పి వేణు. 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వికారాబాద్ జిల్లాలో 20వ తారీకు నుండి 23 వరకుజరుగు సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో ఖమ్మం జిల్లా తరపున పాల్గొన్నారు.

## ఓబీసీ నగర కార్యవర్గ నియామక పత్రాలు అందించిన పుచ్చకాయల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలోలి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినాకర్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రంలి ఓబీసీ నగర ఉపాధ్యక్షులుగా బత్తుల వీరబాబు, దనాల కోట రవి కుమార్, మాదారపు హరినాథ్, 2 టౌన్ అధ్యక్షులుగా కాశిని శ్రీనివాసరావు లుగా నియమింప బడిన వారికి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ రాబోయే కాలం బీసీ లదేనని బీసీలు ఐకమత్యంగా ఉండి చట్ట సభలలో వారికి రావాల్సిన రిజర్వేషన్లు సాధించుకునేదాక పోరాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పక్షపాతి అని , ప్రభుత్వం బీసీ ల కోసం చేసే కార్యక్రమాలు నూతనంగా ఎన్నికైన బీసీ నాయకులు ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు. నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క ప్రాధాన్యత, దాని వల్ల బి సి లకు ఓనగూరే ప్రయోజనాలను ప్రతిఒక్క బీసీ బిడ్డలకు వివరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదని, దీని పై ప్రతిపక్షాలు చేసే



దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్టిఏ ఖమ్మం జిల్లా డైరెక్టర్ గజ్జెలి వెంకన్న, మైనారిటీ విభాగ నగర అధ్యక్షులు అబ్బాస్ భాయ్,50 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీరెడ్డి రమేష్ ,చింతల వెంకన్న,రాచకొండ పిచ్చయ్య

## నారాయణపురంలో ఎంపీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**కల్లూరు ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి):** మండల పరిధిలో నారాయణపురం గ్రామంలో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగురెడ్డి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఎంపి జన్మదినం ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి,కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన ఎంపి రామ సహాయం రఘు రామ రెడ్డి ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరారు.ఖమ్మం జిల్లా ప్రజలు ఆయనను ఆదరించి ఎంపీగా గెలిపించారని జిల్లా అభివృద్ధి కోసం వారు పాటుపడుతున్నారని,ఆయనను ఆదరించిన ప్రజలను ఆయన ఎన్నడూ మర్చిపోడని ప్రజల పక్షాన నిలబడే గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.మన మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇంకా అభివృద్ధి చేయటంలో ముందుంటామని అన్నారు.తనను నమ్ముకున్న తనవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా కల్పించే గొప్ప నాయకుడు ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర్ రెడ్డి,యూత్ నాయకులు యాస శ్రీకాంత్,నోటి కృష్ణారెడ్డి,మట్టా రామకృష్ణ,బానోత్ లాల్ సింగ్,ఉబ్బన రాంబాబు,తోట సుబ్బారావు,చందునాయక్,బొల్లం ఉపేంద్ర,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీ రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్లమెంట్ సభ్యులు రామశాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బాలసాని లక్ష్మీనారాయణ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తలతూగాలని, ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని తద్వార కాంగ్రెస్ పార్టీ పటిష్టత పెర గాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసి డెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,మద్దినేని స్వర్ణ కుమారి , ఎంపీ కార్యాలయ ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్ ,కార్పొరేటర్ లకావత్ సైదులు నా



యక్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా కాం గ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర ఆర్టిఏ అఫీషియల్ మెంబర్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ , జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ ,ప్రతి భరెడ్డి, పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ఏం డి ముస్తఫా , కోసూరి శ్రీనివాస్ , భూక్యా సురేష్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు క్రాంతి,నవాజ్, బలుసు లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలి.





కారేపల్లి గ్రామస్తులు.

**కారేపల్లి,ఫిబ్రవరి19, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల కేంద్రంలో బీసీ హాస్టల్కు కేటాయించిన స్థలంలో అనుమతులు లేకుండా కట్టడాలు కట్టడమే కాకుండా వాటిలో కార్యక్రమాన్ని సైతం బుధవారం ఏర్పాటు చేయడంతో స్థానికులు వాగ్వాదానికి దిగారు.సింగరేణి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో స్థానిక గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు.ఇది ప్రభుత్వ స్థలం అని,ఇందులో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని అన్నారు.ప్రభుత్వ స్థలాన్ని బీసీ హాస్టల్ కు కేటాయించారని,గతంలో స్మశాన వాటిక ఉండగా విద్యార్థుల ఉన్నత చదువుల దృష్ట్యా కారేపల్లి గ్రామస్తులు ఆ స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చారన్నారు .కానీ నేడు ఆ భూమి ఆక్రమణకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని,అక్రమ కట్టడాలు చేపట్టినా, ఆక్రమణలు జరిగిన కారేపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమవుతుందని గ్రామస్తులు తెలిపారు.అనంతరం సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు బిజెపి సీనియర్ నాయకులు తురక నారాయణ,గ్రామస్తులు అక్రమ కట్టడాలపైవినతి పత్రాన్ని అందజేశారు.పిల్లల కొరకు,హాస్టల్లో కొరకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడం తొలగించి గ్రామానికి ఉపయోగపడే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల భవన నిర్మాణానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఇచ్చిన మాట ప్రకారం యధావిధిగా కొనసాగుతుందని, గ్రామస్తులు ఎవరు అధైర్యపడొద్దని హామీ ఇచ్చారు.

# మండలానికో నమునా ఇందిరమ్మ ఇల్లు





జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్ లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు

ఇందిరమ్మ ఇల్లు గృహ మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండలానికో నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్దిదారులకు మంచి మంచి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకి వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. స్వంత ఇల్లు, ప్రతి పేదవాని కల అని, అది నెరవేరే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ళు పద్దతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో అందించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దారు రాంప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి19 ప్రజా జ్యోతి. :** పట్టణానికి చెందిన బెజవాడ రాం బాబు సత్యవతి వారి కుమారుడు నాని రాజశేఖర్ సోనాలిక వివాహ వేడుకలు ఆదివారం జరిగింది. బుధవారం పట్టణంలోని కిరాణా మర్చంట్ కళ్యాణ మండపంలో వారి రిసెప్షన్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివవేణు,గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,మానుకోట ప్రసాద్,వినుకొండ కృష్ణ,డి ఎన్ చారి,ఆంగోతు రామారావు,గంద్ర విజయ సారధి రెడ్డి,తోట సుజలా రాణి,కమల్ పాషా,టోపీ శ్రీను, చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేసిన వ్యక్తి పై కేసు నమోదు.

ఎస్సై ఎన్ రాజారాం.





**కారేపల్లి, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర తండాకు చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసినందుకుగాను అమ్మాయి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు గత రెండు సంవత్సరాల నుండి ప్రేమిస్తున్నానని వెంటపడి పెళ్లికి నిరాకరించడం వలన అతని మిత్రులతో బాధితురాలు ఇంటి ముందు గొడవ చేయడం వలన అందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం.

**కారేపల్లి, ఫిబ్రవరి19, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన మృతుని కుటుంబానికి వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ బుధవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చీమలపాడు గ్రామానికి చెందిన గోగినపల్లి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక నాయకుడు మాలోత్ బావ్ సింగ్ చేతుల మీదుగా మృతుడి భార్య రాంబాయికి 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటి నరసయ్య, భూక్య కృష్ణ, మాలోతి కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# రాత్రి గదికి రమ్మని పిలుస్తారు.. ఇది సమానత్వమా?



'మమ్మల్ని పిలుస్తోంది సినిమాలో నటించేందుకు కాదు.. వారితో కలిసి రాత్రంతా రూమ్‌లో ఉండేందుకు!' అంటూ ఆగ్రహం, అసహనం ఒకేసారి వ్యక్తం చేసింది నటి సనం శెట్టి సమానత్వం అంటే ఇదా? అని ప్రశ్నించింది. కూల్ సురేశ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ప్రారంభోత్సవానికి సనం శెట్టి హాజరైంది. ఈ సందర్భంగా ఆమె.. వెట్రిమారన్ డైరెక్ట్ చేసిన బ్యాడ్ గర్ల్ సినిమా టీజర్‌పై విమర్శలు గుప్పించింది. సనం శెట్టి మాట్లాడుతూ.. బ్యాడ్‌గర్ల్ టీజర్ బోల్డ్ ఎగ్జాంపుల్ కాదు.. అదొక చెత్త ఉదాహరణ. స్వేచ్ఛ, లింగసమానత్వం అనే అంశాలను చాలా తప్పుగా చూపించారు. అబ్బాయిలతో పోటీపడి సిగరెట్ తాగడం, మందు తాగడం సమానత్వం కాదు. సమానత్వం అంటే అన్నింట్లోనూ మాకు సమాన అవకాశాలివ్వాలి, సమాన గౌరవం దక్కాలి. హీరోను సంప్రదించే విధానం, హీరోయిన్‌ను సంప్రదించే విధానం ఒకేలా ఉందా? లేదు. నన్నే తీసుకోండి. సినిమాలో నటించమని పిలవడానికి బదులు వారితో కలిసి గదిలో ఉండమని పిలుస్తున్నారు. ఇది సమానత్వమా? ఎందుకు తీస్తారో అర్థం కాదు బ్యాడ్ గర్ల్ టీజర్ ఏమాత్రం బాగోలేదు. ఇది టీనేజీ అమ్మాయిలను చెడగొట్టేలా ఉంది. ఇలాంటి చెత్త మూవీస్ ఎందుకు తీస్తారో అర్థం కాదు. బాధ్యతాయుతమైన ఫిలింమేకర్స్ ఇలాంటి సినిమాలు చేయడం మరింత బాధాకరం అని చెప్పుకొచ్చింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ట్వీట్ చేసింది. అంబులి 3డీ సినిమాతో తమిళ చిత్రసీమకు పరిచయమైందీ బ్యూటీ. క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోయిన్‌గా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. శ్రీమంతుడు, సింగం 123, ప్రేమికుడు చిత్రాలతో తెలుగువారికి పరిచయమైంది. ప్రస్తుతం తమిళంలో ఎతిర్ విన్నైయాత్రు మూవీ చేస్తోంది.

# సమ్మర్ మరింత కళ తప్పబోతోందా?



తెలుగు సినిమాలకు అనే కాదు.. మొత్తంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీకి కాసుల వర్షం కురిపించే లాంగ్ సీజన్ అంటే.. వేసవినే. సినిమాలకు మహారాజ పోషకులైన యూత్ అంతా ఆ టైంలో పరీక్షలు పూర్తి చేసుకుని ఖాళీగా ఉంటారు. సెలవుల్లో సినిమాలు ఎంజాయ్ చేయాలనుకుంటారు. ఫ్యామిలీ ఆడియన్స్ సైతం ఏసీ థియేటర్లలో కూర్చుని సినిమాలు ఆస్వాదించాలని చూస్తారు. అందుకే వేసవిలో పెద్ద పెద్ద సినిమాలను రిలీజ్ చేస్తుంటారు. ప్రతి వారం క్రేజీ మూవీ రిలీజవుతుంటుంది.కానీ ఈ మధ్య వేసవి సినిమాల విషయంలో టాలీవుడ్ ప్లానింగ్ సరిగా ఉండట్లేదు. కొవిడ్ దగ్గర్నుంచి ప్రణాళికలన్నీ దెబ్బ తింటున్నాయి. గత వేసవిలో ఒక్కటంటే ఒక్క పెద్ద సినిమా లేకపోయింది. ఈ ఏడాది కూడా పరిస్థితి భిన్నంగా ఉండేలా లేదు. రాజా సాబ్, విశ్వంభర.. ఇలా ఒక్కొక్కటిగా పెద్ద సినిమాలు వేసవి రేసు నుంచి తప్పుకుంటున్నాయి. వేసవికి షెడ్యూల్ చేసిన ఈ చిత్రాలు వాయిదా పడడం అనివార్యం. అధికారిక ప్రకటన అయితే రాలేదు కానీ.. ఇవి సమ్మర్లో రావన్నది మాత్రం స్పష్టం. పవన్ కళ్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు' కూడా వాయిదా పడడం పక్కా అని అంటున్నారు. 'కన్నప్ప' మినహాయిస్తే ఒక స్థాయి ఉన్న సినిమాలేవీ సమ్మర్లో రిలీజ్ కావట్లేదు. ఇప్పుడు వేసవి మరింత కళ తప్పే అప్‌డేట్ ఒకటి బయటికి వచ్చింది. సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం 'కూలీ'తో అయినా సర్దుకుపోదాం అంటే ఇప్పుడు దాన్ని కూడా వాయిదా వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రజినీ సినిమా అంటే తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంటుంది.

# తారక్ మీద ప్రెజర్ పడుతోందా

దేవర బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న వార్ 2 షూటింగ్ ఇంకా పూర్తి కాలేదు. కొంత పార్ట్ బ్యాలన్స్ ఉంది. ఆగస్ట్ 14 విడుదల తేదీని గత ఏడాదే ప్రకటించిన యష్ రాజ్ ఫిలింస్ ఆ తేదీని మిస్ చేసుకోకుండా ఉండేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. చాలా అరుదుగా ఈ ప్రొడక్షన్ హౌస్ లో వాయిదాలు ఉంటాయి కాబట్టి అభిమానులు ఆ నమ్మకంతోనే ఉన్నారు. అయితే హృతిక్ రోషన్, తారక్ డేట్లు సర్దుబాటు అవుతున్నప్పటికీ కీలకమైన ఇతర ఆర్టిస్టుల వల్ల కొంత జాప్యం అవుతుందని ముంబై టాక్. లేదంటే ఈపాటికి గుమ్మడికాయ కొట్టేసి పోస్ట్ ప్రొడక్షన్ ని పూర్తి స్వింగ్ లో పెట్టేవాళ్ళు.అసలు ట్విస్ట్ ఏంటంటే ఇంకా ఇద్దరు హీరోల కాంబో పాట షూట్ జరగలేదు. ఈ స్పెషల్ సాంగ్ కోసం పలువురు హీరోయిన్లను సంప్రదిస్తున్నారు కానీ రకరకాల కారణాలతో ఎవరూ లాక్ కాలేదు. ఫిబ్రవరి మినహాయిస్తే చేతిలో కేవలం అయిదు నెలల సమయం మాత్రమే ఉంది. ఇందులోనే ప్రమోషన్లు కూడా చేసుకోవాలి.






# సుడల్ తెలుగు ట్రైలర్ విడుదల చేసిన నాగచైతన్య

తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'సుడల్: ది వోర్టెక్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. ఐశ్వర్య రాజేశ్ కదీర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ థ్రిల్లర్ సిరీస్ ఫిబ్రవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి రానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ హీరో నాగచైతన్య విడుదల చేశారు. 2022లో విడుదలై తమిళ వెబ్ సిరీస్ 'సుడల్: ది వోర్టెక్స్' సీక్వెల్‌గా పార్ట్2 తెరకెక్కింది. బ్రహ్మ జి – అనుచరణ్ మురుగేయాన్ దర్శకత్వం వహించగా.. విక్రమ్ వేదా చిత్రం ఫేమ్ గాయత్రి పుష్కర్‌ల ద్వయం నిర్మించింది. ఇందులో కదీర్, ఐశ్వర్యా రాజేశ్, ఆర్.పార్తిబన్, హరీశ్ ఉత్తమన్, శ్రియారెడ్డి కీలకపాత్రల్లో నటించారు.

# ఇప్పటివరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు



'మజాకా'లో యంగ్ కాలేజ్ గర్ల్ పాత్రలో నటించాడు.బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. నా పాత్రను కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటి వరకు ఇలాంటి పాత్రను చేయలేదు. ఆడియన్స్‌కి కచ్చితంగా నచ్చుతుంది'అని అన్నారు రీతూ వర్మ. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన తాజా చిత్రం 'మజాకా'. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫిబ్రవరి 26న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రీతూ వర్మ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ప్రసన్న ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్ టైనింగ్ గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషేంట్ గా ఉంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్ కి కథ లో చాలా ఇంపార్టెన్స్ ఉంది. నరేషన్ చాలా నచ్చింది. ఈ సినిమా సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ గారికి ఓ సింగిల్ టేక్ సీన్ ఉంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ గారు డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ.. 'చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్ లో అలాంటి సీన్ చూడాలేదు'అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్. ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్ లో అందరూ ఎనర్జిటిక్ గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్ లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది త్రినాథ్ రావు గత సినిమాల మాదిరే మజాక కూడా ఫుల్ ఎంటర్ టైనింగ్ గా ఉండబోతోంది. కామెడీతో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ఆకట్టుకుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. సందీప్ గారు చాలా పాజిటివ్ పర్సన్. లవ్లీ కోస్టార్. చాలా ఎనర్జిటిక్ గా ఉంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం ఆనందంగా ఉంది. అన్షు చాలా హార్డ్ వర్కింగ్ పర్సన్. ఈ సినిమా కోసం తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. డైరెక్టర్ త్రినాథ్ రావు చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్ గా ఉంటారు.

# నేషనల్ క్రష్ కోసం నేచురల్ స్టార్ ప్రయత్నాలా!



నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులోని నానికి జోడీగా హీరోయిన్ ఎంపిక కాలేదు. శ్రద్ధా కపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు తెరపైకి వచ్చాయి గానీ ఎవరూ ఫైనల్ ఆలేదు. శ్రద్ధా కపూర్ భారీ పారితోషికం డిమాండ్ చేయడంతో మేకర్స్ లైట్ తీసుకున్నారు. మృణాల్ ఠాకూర్ విషయంలో మేకర్స్ అంత ఆసక్తిగానూ లేరు. మళ్లీ అదే హీరోయిన్ అయితే ప్రేక్షకులకు ఫ్రెష్ ఫీలింగ్ రాదు? అన్న కోణంలో వెనకడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రేసులోకి నేషనల్ క్రష్ రష్మికా మందన్నా పేరు కూడా వచ్చింది. నానికి జోడీగా రష్మిక అయితే పర్ఫెక్ట్ గా ఉంటుందని శ్రీకాంత్ భావిస్తున్నాడుట. తాను రాసిన పాత్రకు కూడా అమ్మడు పక్కాగా సూటవుతుందిట. దీంతో ఆమె డేట్ల కోసం నాని ప్రతయ్నాలు చేస్తున్నట్లు సమాచారం. సమంతకు ఐకానిక్ గోల్డ్ అవార్డు.. రష్మిక నటిగా చాలా బిజీగా ఉంది. తెలుగు, హిందీ సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతుంది. ఎక్కువగా బాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టి పని చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగు సినిమా కమిట్ అవుతుందా? అన్న సందేహం ఉంది. అదుకే నేరుగా నాని నే ఆమెని రంగంలోకి దించడానికి దిగినట్లు తెలుస్తోంది. నాని అమ్మడిని కన్విన్స్ చేసినా? భారీ పారితోషికం డిమాండ్ చేస్తుంది. ఆమె పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకునే డిమాండ్ చేస్తుంది. అయితే నిర్మాతలు కూడా రష్మిక అడిగినంత ఇవ్వాలనే ఆలోచనలోనే ఉన్నట్లు సమాచారం.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967